స్థాపితం:1985 ఫోన్:470477
క్రాంతి రెసిడెన్షియల్ కాలేజి
సిద్ధార్థ మెడికల్ కాలేజి ఎదురు, విజయవాడ-8
★ 1990-91 సం.నకు జూనియర్ ఇంటర్ & సీనియర్ ఇంటర్ M.PC, Bi.PC, M.E.C & C.E.C గ్రూపులకు ఇంగ్లీషు & తెలుగు మీడియంలలో అడ్మిషన్లు జరుగుచున్నవి.
★ రు.20/-లు చెల్లించి అప్లికేషన్ & ప్రాస్పెక్టస్ పొందండి
క్లాసులు ప్రారంభం: సీనియర్ ఇంటర్: 11-6-90 జూనియర్ ఇంటర్: 17-6-90

ఆంధ్ర పత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక
వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
ANDHRA PATRIKA Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD Regd.H/VJ No.49
సంపుటం: 77 సంచిక:37 ఉదయం *** విజయవాడ బుధవారం 9-5-90 పుటలు: 10 వెల:రు.1.30పైసలు

32226

Thought for the day
We should allow others' excellence, to preserve a modest opinion of our own - Barrow
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road, Madras - 600 086 Phone : 473030
Your quest for excellence ends here

దక్షిణాంధ్రకోస్తాపై తుఫాను భూతం

ప్రకృతి విలయతాండవంలో బతుకునావకు లంగరెయ్యి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8 : బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం నెల్లూరుకు ఆగ్నేయంగా 180 కి.లో మీటర్ల దూరంగా కేంద్రీకృతమై వుంది. అది గంటకు పదిహేను కిలోమీటర్ల వేగంతో పయనించి నేటి అర్థరాత్రి తీరాన్ని దాటే అవకాశం వుంది. ఫలితంగా 1977 లో సంభవించిన ఉప్పెన కన్నా ఉధృతమైన తుఫాను కోస్తాప్రాంతాన్ని కబలించే అవకాశావుంది.

నేటి మధ్యాహ్నం హడావుడిగా ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పై విషయాలను వెల్లడించారు. దివిసీమ ప్రాంతంలో సముద్రం ఏడు మీటర్ల ఎత్తుకు, మిగతా ప్రాంతాల్లో అయిదుమీటర్ల ఎత్తుకు కెరటాలు లేచే అవకాశమున్నదని, ఉధృతమైన ఉప్పెన ముప్పు ముంచుకుని వచ్చే అవకాశం వున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

ఒంగోలు-బందరు మధ్య తీరందాటనున్న తుఫాను

ఉప్పెన బారి నుంచి ప్రజలను రక్షించేదుకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వున్నదని, పునరావాస కార్యక్రమాలు చేపట్టిన అధికారులకు ప్రజలు సహకరించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కోరారు.

ముంచుకొని రానున్న ఉప్పెన ప్రమాదం దృష్ట్యా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు గాను తన బెంగుళూరు పర్యటనను వాయిదా వేసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఇదిలా వుండగా ఇప్పటికే నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో లోతట్టు ప్రాంతాల నుంచి సుమారు లక్ష కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆయా ప్రాంతాల్లో 350 పునరావాస సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొంటూ సైనిక, నావిక, వైమానిక పడవల సహాయాన్ని కూడా ఇదివరకే కోరటం జరిగిందని తెలిపారు.

ముంచుకొస్తున్న తుఫాను కారణంగా ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, మిగతా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షాలు కురుస్తున్నాయని ఆయన తెలిపారు.

సహాయ రక్షిత కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వివిధ శాఖల కార్యదర్శులను, సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారులను విజయవాడకు పంపిస్తున్నామని, అక్కడి నుంచే వారు ఆ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారని, అవసరమైతే వారు మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్తారని ముఖ్యమంత్రి చెప్పారు. వారు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, హైదరాబాద్‌లో పునరావాస సహాయక కమిషనర్, రెవెన్యూ శాఖ మంత్రి కూడా పరిస్థితులను సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు.

రైళ్ల ఆపివేత:

పరిస్థితులను బట్టి రైళ్లను విజయవాడలోనే ఆపివేయవలసిందిగా తాను కోరానని, అవసరాన్ని బట్టి ఆర్.టి.సి. బస్సులను ఆపివేసే నిర్ణయాన్ని స్థానిక అధికార్లు తీసుకొంటారని ఆయన తెలిపారు.

కాగా నెల్లూరు, ప్రకాశం, జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యల కింద భారీ ఎత్తున ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు కృష్ణాజిల్లాలలో 68,221 మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నెల్లూరు జిల్లాలోని 75 గ్రామాలలో 120 వాహనాల ద్వారా 25 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 65 పునరావాస సహాయక శిబిరాలు పనిచేస్తున్నాయి. ఇదే విధంగా ప్రకాశంజిల్లాలోని 99 గ్రామాలనుంచి 34630 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. గుంటూరు జిల్లాలో 5591 మందిని, కృష్ణాజిల్లలో 3 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

గంటకు 100-120 కి.మీ. వేగంతో పెనుగాలులు

పెనుతుపాను మరింత తీవ్రరూపం ధరించి ఒంగోలు - బందరు మధ్య నేటి రాత్రికిగానీ, రేపు ఉదయానికిగానీ తీరాన్ని దాటవచ్చునని మద్రాసులోని వాతావరణ కార్యాలయం తెలియజేసింది.

గంటకు 100 నుండి 120 కిలో మీటర్ల వేగంతో పెనుగాలులు వృక్షాలను కూల్చివేయవచ్చు. పక్కా ఇళ్లు దెబ్బతినవచ్చు. మద్రాసు, చెంగై-అన్నా జిల్లాల్లో భారీ వర్షాలవల్ల వరదలు రావచ్చు. మద్రాసు రేవులో నంబరు 8 ప్రమాద సూచికను ఎగురవేశారు.

విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరిక కార్యాలయం అందజేసిన సమాచారం ప్రకారం నేటి సాయంత్రానికి గానీ, రేపు ఉదయానికి గానీ తుఫాన్ తీరాన్ని దాటవచ్చు.

తుపాను వాయువ్యదిశలో పయనించి నేటి సాయంత్రానికి గానీ, రాత్రికిగానీ మద్రాసు-మచిలీపట్నంల మధ్య తీరాన్ని దాటవచ్చు. తుఫాను ప్రభావం వల్ల నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో విస్తారంగా, కొన్ని ప్రాంతాలలో కుండపోతగా వర్షాలు పడవచ్చు. తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో కూడా అక్కడక్కడా భారీ వర్షాలు పడవచ్చు.

మూడవ పెనుతుఫాను

పూనే, మే 8 : దక్షిణాంధ్ర కోస్తాను తాకనున్న పెనుతుపాన్ 1977 నుండి సంభవించిన తుపానులలో తీవ్ర రూపం దాల్చిన మూడవది.

నిన్న తుపాను తీవ్రత 6 పాయింట్లు కాగా నేడు 6.5 పాయింట్లతో మరింత తీవ్రరూపం ధరించింది. తీరాన్ని తాకే సమయానికి తుఫాను తీవ్రత మరింత పెరిగే అవకాశం వుందని పూనాలోని వాతావరణ శాఖ తెలియజేసింది.

వాయుగుండం 20 కిలోమీటర్ల ఎత్తు, నాలుగు డిగ్రీల వ్యాసం కలిగి సిలిండర్‌ను పోలి వుండటమే తుఫాను తీవ్రతను తెలియజేస్తోందని వాతావరణ శాఖ వర్గాల వారు పేర్కొన్నారు. ఒక డిగ్రీ 110 కిలోమీటర్లకు సమానం.

1979 మే 13న బాపట్ల వద్ద తీరాన్ని తాకిన పెనుతుపాను 6.5 పాయింట్ల తీవ్రత కలిగివుంది.

టెన్త్‌లో 41.59 శాతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8 : గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 41.59 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈసారి బాలికల కన్నా బాలుర ఉత్తీర్ణత శాతం అధికంగా వుంది. నిజామాబాద్ జిల్లాలో అత్యధిక శాతం మంది ఉత్తీర్ణులవ్వడం ఈసారి విశేషం. ఈ జిల్లాలో 49.52 శాతం మంది పాసయ్యారు. కాగా, అనంతపురం జిల్లాలో కేవలం 19.18 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

మార్చిలో జరిగిన ఈ పరీక్షలను 4,03,383 మంది రెగ్యులర్ విద్యార్థులు, 3,10,705 మంది ప్రయివేట్ విద్యార్థులురాశారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 41.59 శాతం, ప్రయివేట్ విద్యార్థుల్లో 25.09 శాతం మంది పాసయ్యారు. పది టాప్ రాంకుల్లో 25 మంది బాలురు, మరో పది టాప్ రాంకుల్లో 18 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. రాంకులు సాధించిన వారిలో 21 మంది బాలురు, 10 మంది బాలికలు ఎ.పి. రెసిడెన్షియల్ స్కూళ్ళకు చెందిన వారు.

మొదటి శ్రేణిలో 48,850 మంది బాలురు, 29,593 మంది బాలికలు పాసయ్యారు. రెండవ శ్రేణిలో 46,000 మంది బాలురు, 23,899 మంది బాలికలు ఉత్తీర్ణులు కాగా, తృతీయ శ్రేణిలో 29,366 మంది బాలురు, 13,172 మంది బాలికలు పాసయ్యారు. ఇక కంపార్ట్‌మెంటల్‌గా 39,838 మంది బాలురు, 13,172 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. మాల్‌ప్రాక్టీసులకు పాల్పడిన బాలురు సంఖ్య 5 ,826 కాగా బాలికల సంఖ్య 695.

4,105 మంది బాలుర, 1,409 మంది బాలికల ఫలితాలను నిలిపివేశారు. ఇక పరీక్షకు హాజరయిన వారిలో 3,26,502 మంది బాలురు, 1,21,613 మంది బాలికలు తప్పారు.

రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఇలా వుంది. మొత్తం 4,03,383 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 1,67,763 మంది పాసయ్యారు. అంటే 41.59 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇక 3,10,705 మంది ప్రయివేటుగా హాజరుకాగా 77,945 మంది అనగా 25.09 శాతం పాసయ్యారు.

ఈరోజు 'ఆంధ్రపత్రిక' తోపాటు ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాల సప్లిమెంట్ ఇస్తున్నాం - మేనేజరు

టెన్త్‌లో జిల్లాలవారీ ఉత్తీర్ణత శాతం

హైదరాబాద్, మే 8 :

హైదరాబాదు (1)	42.42
హైదరాబాదు(2)	43.53
హైదరాబాదు(3)	39.07
రంగారెడ్డి	31.71
శ్రీకాకుళం	22.23
విజయనగరం	29.96
విశాఖపట్నం	37.99
తూర్పుగోదావ	31.58
పశ్చిమగోదావరి	34.21
కృష్ణా	42.15
గుంటూరు	42.28
ప్రకాశం	40.16
నెల్లూరు	39.45
చిత్తూరు	28.39
కర్నూలు	28.38
కడప	30.39
అనంతపురం	19.18 (అత్యల్పం
మహబూబ్ నగర్	37.69
నల్గొండ	26.69
ఖమ్మం	30.42
వరంగల్	31.94
కరీంనగర్	29.92
ఆదిలాబాద్	43.94
మెదక్	45.70
నిజామాబాద్	49.52 (అత్యధికం

బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

నెల్లూరు, మే 8 (నవవార్త) : బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం నెల్లూరు ఒంగోలు మధ్య తీరం దాటుతుందనడంతో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని ప్రజలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటున్నారు. నెల్లూరు జిల్లాలోని 60 గ్రామాలు తుఫాన్ తాకిడికి గురికాగలవని గుర్తించగా 50 గ్రామాల ప్రజల్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు సారధ్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతిసుధాన్, జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ రాధా గ్రామాలు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. ముఖ్యంగా తుఫాన్ హెచ్చరికలకు కావలి డివిజన్‌లోని ప్రజలు భయాందోళనలతో వున్నారు. ఇటీవల తుఫాను సంభవించి ఆరుమాసాలు గడువకముందే తుఫాన్ హెచ్చరికలు విన్న ఈ డివిజన్‌లోని ప్రజలు భీతిల్లిపోతున్నారు.

తీరప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి వంద అధికార బృందాలు, వంద వాహనాలు పూర్తిగా నిమగ్నమై పనిచేస్తున్నాయి.

కావలి డివిజన్‌లో

కావలి డివిజన్‌లో తీరప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి దాదాపు 28 వాహనాల్ని ఏర్పాటు చేసినట్లు కావలి ఆర్.డి.వో శ్రీ గాంధీ తెలిపారు. కావలి, బోగోలు, అల్లూరు, విడవలూరు మండలాలలోని తీరప్రాంతాలకు చెందిన 3,500 మంది ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహార పొట్లాల సదుపాయాన్ని కల్పించినట్లు ఆయన 'నవవార్త' కు ఫోన్లో తెలిపారు. కావలి ప్రాంతంలోని తీర ప్రాంతాల్లోని ప్రజల్ని కావలి పట్టణానికి తీసుకొనివచ్చినట్లు, మరికొందరిని ఆయా ప్రాంతాలలో వున్న తుఫాన్ షెల్టర్లలో వుంచినట్లు, సమాచారసేకరణ కోసం విడవలూరు, రామతీర్థంలలో రెండు వైర్‌లెస్‌సెట్లు ఏర్పాటుచేసివున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏర్పాట్లు కావలి డి.యస్.పి. శ్రీ శ్రీహరిరావు పర్యవేక్షిస్తూవున్నారు. కావలి డివిజన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బంది తీర ప్రాంతాల ప్రజల్ని తరలించుకొని వచ్చే కార్యక్రమంలో నిమగ్నమయి చేసివున్నట్లు శ్రీ శ్రీహరిరావు తెలిపారు.

గూడూరు డివిజన్‌లో

గూడూరు డివిజన్‌లో తుఫాన్ తాకిడికి గురఅయ్యే గ్రామాలుగా గుర్తించిన చిల్లకూరు, చిట్టమూరు, వాకాడు, కోట, సూళ్లూరుపేట తీర ప్రాంతాల ప్రజల్ని ముందుజాగ్రత్త చర్యగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకొని వచ్చినట్లు గూడూరు సబ్‌కలెక్టర్ శ్రీ సతీష్‌చంద్ర తెలిపారు. తీరప్రాంతాల ప్రజల్ని ఆయా ప్రాంతాలకు సమీపంలో వున్న తుఫాన్ షెల్టర్లలోకి తరలించి వారికి భోజన వసతి కల్పించినట్లు ఆయన చెప్పారు.

గూడూరు డివిజన్‌లో తుఫాన్ సహాయక చర్యలు చేపట్టడానికి రు.5 లక్షల నిధిని జిల్లా కలెక్టర్ విడుదల చేసినట్లు ఆయన చెప్పారు. బియ్యం, కిరోసిన్ నిత్యావసరవస్తువుల్ని ఆయాప్రాంతాలకు పంపినట్లు ఆయన తెలిపారు.

భారీవర్షాలు

నెల్లూరు జిల్లాలో అన్నిచోట్ల దాదాపు భారీవర్షాలు గత రెండురోజులుగా కురుస్తూనేవున్నాయి. కురుస్తున్న వర్షాల కారణంగా తుఫాన్ గాలులు తీవ్రతరమైతే ఎన్నో పూరిగుడిసెలు, పెంకుటిళ్లు నేలమట్టం కాగాలవని జిల్లా యంత్రాంగం అంచనా వేస్తున్నది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుఫాన్ సమాచారం అందించే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేశారు.

రైల్వేఅధికారులు సమాయత్తం

తుఫాను కారణంగా విజయవాడ-గూడూరుల మధ్య ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసేందుకు రైల్వే అధికారులు అప్రమత్తతో వున్నారు. ఈ సహాయక చర్యలు స్వయంగా పర్యవేక్షించేందుకు విజయవాడ డివిజన్‌లోని సీనియర్ అధికారుల బృందం నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట వద్ద వుంది.

నెల్లూరు, వాకాడులలో 'హామ్' సెట్స్ ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావం వల్ల నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు పడుతూనే వున్నాయి. తీరప్రాంతాలలోని 50 గ్రామాల్లోని 10 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

జిల్లా వ్యాప్తంగా అధికారులు 90 గ్రామాలను ఉపయోగించుకున్నారు.

అంబేద్కర్ పేరుతో సెంట్రల్ వర్శిటీలేదు

న్యూఢిల్లీ, మే 8 : డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ పేరుమీద కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే ప్రతిపాదన యేదీ ప్రభుత్వం వద్ద లేదని మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయమంత్రి శ్రీ చిమన్‌భాయ్ మెహతా మంగళవారం ప్రశ్నోత్తర సమయంలో రాజ్యసభకు తెలిపారు.

ప్రస్తుతం దేశంలో కనీసం 14 బోగస్ విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయని శ్రీ మెహతా తన లిఖిత పూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

బోగస్ విశ్వవిద్యాయాలతో వ్యవహారించేందుకుగాను ప్రస్తుతం వున్న సూత్రాలను సవరించే విషయమై యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఏ విధమైన ప్రతిపాదన పంపలేదన్నారు. బోగస్ విశ్వవిద్యాలయాల అవతరణను నిరోధించేందుకుగాను తగిన సూచనలను చేసేందుకు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఒక సంఘాన్ని సూచించిందన్నారు.

నవోదయ విద్యాలయాల పథకాన్ని సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వేరొక అనుబంధ ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.

వారం-వర్జ్యం

బుధవారం

శ్రీ ప్రమోదనామ సం. వైశాఖమాసం శుద్ధ పూర్ణిమ: రా. 1-1; స్వాతి: ప.2-33; వర్జ్యం: రా.: 8-50 ను. 10-38వరకు.

కొసతో కొసరు

గమనిక

టెన్త్ క్లాస్ పరీక్షా ఫలితాల కంప్యూటర్ ప్రతి స్పష్టంగా లేనందున కొన్నిచోట్ల అంకెలు అస్పష్టంగా ప్రచురణ అయ్యాయి. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నాము.

టాప్‌ర్యాంకులవారు వీరే

పేరు	స్కూలుపేరు	మార్కులు	రాంకు
సయ్యద్‌బాబు	ఏపిరెసిడెన్షియల్‌స్కూలు, కొడిగినహళ్లి, అనంతపూర్.	559	1
గట్టుపల్లి శ్రీధర్ బాబు	ఏపిరెసిడెన్షియల్ స్కూలు, కొడిగెనహళ్లి, అనంతపూర్.	550	2
సట్ల శోభారాణి	బాలికల ఎ.పి.రెసిడెన్షియల్‌స్కూల్, హసనపర్తి, వరంగల్	549	3
జంగా శ్రీనివాస్	బాలుర ఎ.పి. రెసిడెన్షియల్‌స్కూలు, పెద్దాపూర్ కాంప్, కరింనగర్	549	3
గుడెకోటకర్రి బసప్ప	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు, కొడిగెనహళ్ళి, అనంతపూర్	547	4
గురాల విజయభాస్కర్	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూల్, భూపతి పాలెం, తూర్పు గోదావరి జిల్లా	547	4
సంకెపల్లి యశ్వంత్	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు, కీసరగుట్ట, రంగారెడ్డి	547	4
పబ్బరాజు రామారావు	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూల్, కీసరగుట్ట, రంగారెడ్డి	547	4
గడ్డం కిషోర్	బాలుర ఎ.పి.రెసిడెన్షియల్‌స్కూలు, పెద్దాపూర్ కాంప్, కరింనగర్	546	5
వంగావెంకటరామయ్య	జడ్.పి.హైస్కూలు, ఎలిగెయిడ్, కరింనగర్	546	5

(మిగతా 6వ పేజీలో)

జిల్లా మండలస్థాయిల్లో తె.దే. పార్టీని పటిష్టం చేసే కృషి - వార్త
శ్రీధర్

ఖజానా కొల్లగొట్టిన ఎన్టీఆర్

స్వాహా చిట్టా తిరగేసిన శీనయ్య

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 8 : తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు తన వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకోవడానికి, తన కుటుంబ ఆస్తులను అభివృద్ధి చేసుకోవడానికి తన పార్టీ ప్రచారానికి, భద్రతకు, వాణిజ్య కార్యకలాపాలకు 3 కోట్ల 87 లక్షల 22 వేల 225 రూపాయల మేరకు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని, శ్రీ ఎన్.టి. ఆర్. దుర్వినియోగం చేసిన ప్రజాధనం విషయాన్ని మంత్రి మండలి పరిశీలించి ఏమీ చేయాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

మంగళవారం నాడు సచివాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ప్రజాధనం దుర్వినియోగంపై మంత్రివర్గ ఉపసంఘం తన ప్రాథమిక నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించిందని, శ్రీ ఎన్.టి.ఆర్. పాల్పడిన దుర్వినియోగం వివరాలు ఇంకా రావలసి వున్నదని ఆయన అన్నారు.

శ్రీ రామారావు హయాంలో ఆయన కుటుంబాల కొరకు జి.ఓ.లు సృష్టించడం, చట్టాలు కూడా మార్చడం జరిగిందని, ఈ విషయాలను ప్రజల ముందు పెడుతున్నామని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ మహానాడు సమావేశాలు పేరిట శ్రీ ఎన్.టి. ఆర్. రూపొందిస్తున్న బ్రహ్మర్షి విశ్వామిత్ర చలనచిత్రం షూటింగ్ పేరిట, శ్రీ ఎన్.టి.ఆర్. కుమారులకు గల ఇళ్ల అభివృద్ధి, మరమ్మతుల పేరిట మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ప్రభుత్వ నిధులను ఖర్చు చేశారని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు.

తెలుగుదేశం పార్టీ మహానాడు సమావేశాలు కాని, బ్రహ్మర్షి విశ్వామిత్ర చలనచిత్రం కాని ప్రభుత్వ కార్యక్రమాలు కావని, అటువంటి వ్యాపార, పార్టీ కార్యకలాపాలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని తరలించిన తన వ్యక్తిగత స్వార్థప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆయన అన్నారు.

1984లో గృహాంతర వాహనాన్ని మాజీ ముఖ్యమంత్రి 4 లక్షల 30 వేల 604 రూపాయల వ్యయంతో కొనుగోలు చేశారని, కాంటెస్సా కారును 98 వేల 642 రూపాయలు, బుల్లెట్ ప్రూఫ్ కారును 2 లక్షల 50 వేల రూపాయలు, స్టాండర్డ్ రోవర్ కారుకు ఒక లక్ష 90 వేల రూపాయలు, పెట్రోలు ఖర్చు కింద రెండు లక్షల 71 వేల 827 రూపాయలు ఖర్చు చేశారని మంత్రి వివరించారు.

మొత్తం కార్ల కొనుగోలు, నిర్వహణ, పెట్రోలు ఖర్చు కింద 140 లక్షల 79 వేల 878 రూపాయల 37 పైసలు, శ్రీ ఎన్.టి.ఆర్. ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ అతిధి గృహం ఖర్చులు 2 లక్షల 65 వేల 198 రూపాయలు, ఆఫీసు నిర్వహణ కింద 5 లక్షల 13 వేల 587 రూపాయలు, ఇతర కార్యక్రమాలు, అతిధి గృహాల కింద ఈ. మొత్తం ఖర్చు 33 లక్షల 29 వేల 627 రూపాయల 72 పైసలు అయ్యిందని ఆయన తెలిపారు.

శ్రీ ఎన్.టి.ఆర్.కి సెక్యూరిటీ కింద 2 కోట్ల 8 లక్షల 78 వేల 101 రూపాయలు ఖర్చు చేశారని, వ్యక్తిగత ప్రచారం, ఆఫీసులో నామినేటెడ్ పోస్టులకు 19 లక్షల 26 వేల 778 రూపాయలు, కోర్టు కేసుల కింద 9 లక్షల 81 వేల 537 రూపాయల 60 పైసలు ఖర్చు చేశారని మంత్రి వివరించారు.

విశాఖపట్నంలో మహానాడుకు సెక్యూరిటీ ఏర్పాట్లకు 6 లక్షల 1855 రూపాయలు ప్రభుత్వ నిధులను ఖర్చు చేశారని ఆయన అన్నారు.

హైదరాబాద్ నుండి గండిపేటకు ఆర్.టి.సి. స్పెషల్ బస్సులు నడిపిందని, 18 వేల 518 రూపాయల 75 పైసలు తెలుగుదేశం పార్టీ ఆర్.టి.సి.కి చెల్లించవలసి వున్నదని ఆయన తెలిపారు. వివిధ మహానాడుల పేరిట సెక్యూరిటీ ఏర్పాట్లకు పోలీసు డైరెక్టర్ జనరల్ 9 లక్షల 80 వేల రూపాయల వ్యయం చేశారని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం 5వ వార్షికోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాట్లు చేసిన ఉత్సవాలకు, రాష్ట్ర ప్రభుత్వ అతిధుల కోసం ఒక లక్షా 17 వేల 400 రూపాయలు ఖర్చు చేశారని ఆయన తెలిపారు

In The High Court of Judicature of Andhra Pradesh: At Hyderabad
C.M.P No. 8474 of 1989
in
C.M.A.SR No 36449 of 1989
against
O.P.No 233 of 1986
Between
The New India Assurance Co. Ltd.,
Branch Office Rajahmundry
- Appellant
and
Sikolu Achyamma and others
- Respondents

NOTICE

To
Mallipudi Subba Rao,
S/o Ramanna,
Hindu, aged 45 years, Lorry Owner,
M/s. Andhra Auto Motor Works,
Behind Nagadevi Talkies,
Rajahmundry.

Please take notice that the above appeal is filed by the appellant insurance company against you and others, having aggreived by the orders in O.P No 233/83. You are requested to appear in person or through your counsel within 2 weeks after the date of this publication Failing which the Hon'ble High Court may pass appropriate orders.

BY ORDER OF THE COURT
Mr. KOTA SUBBA RAO,
Counsel for the Appelant
H.No. 3 3-818/c
Kudbiguda, Hyderabad-500021

తూ.గో.జిల్లా మండలాధ్యక్షులకు ఎన్టీఆర్ కబురు

రాజమండ్రి, మే 8 : తూ.గో. జిల్లాలోని తె.దే. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులనందరినీ చర్చలకు హైదరాబాద్ రావలసిందిగా ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు కోరినట్లు తెలియవచ్చింది. తూ.గో. జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, గ్రూపులలో ఇటీవల ఏర్పడిన గందరగోళంపై చర్చించడానికి కావచ్చునని తెలుస్తున్నది.

ఈ నెల 10వ తేదీన ఈ సమావేశం జరుగనున్నది. ఈ జిల్లాలో మొత్తం 57 మండలాలకుగాను 41 తెలుగుదేశం పార్టీ చేతిలో ఉన్నాయి.

జమ్మువరం సర్పంచ్ అపహరణ ?

కంచికచర్ల, మే 8 :(నవవార్త) : జమ్మువరంగ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ రఘురాం కోఆపరేటివ్ ప్రెసిడెంట్ శ్రీ బొజ్జా వెంకయ్యను కళ్లకు గంతలు కట్టి టాక్సీలో ఎవరో దుండగులు తీసుకువెళ్లినట్లు పొన్నవరం, జమ్మువరం స్థానిక ప్రజలు చెప్పకొంటున్నారు. ఈ విషయం బి. డి. ఓ. ని ప్రశ్నించగా ఏ విషయం తెలియదని చెప్పారు.

పర్యవేక్షక ఇంజనీరు (ర.భ.)
జాతీయ రహదారులు
విశాఖపట్టణం వారి కార్యాలయము

సవరణ సంఖ్య 1 తేదీ 28-4-90.

చిట్ టెండరు నోటీసు 16/89-90 తేది 26-3-90కు ఈ క్రింది సవరణ ఇవ్వడమైనది.

బదులు :

గుత్తదార్లు టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులతో వారియొక్క నమోదు కాబడినట్లు తెలుపు ధృవీకరణ పత్రములను తత్సంబంధిత పనుల యందు అనుభవమున్నట్లు ధృవీకరణ పత్రములను కూడా జతపరచవలెను. అందుకు భిన్నముగా చేరిన దరఖాస్తులు తిరస్కరింపబడును. టెండరు తీసుకొనువారి తృప్తి మేరకు పైఅంశములను ధృవపరచబడిన పత్రములను సమర్పించిన వారికే టెండరు షెడ్యూల్స్ యివ్వబడును.

చదువుము :

దరఖాస్తుదార్లు హాట్‌మిక్స్ ప్లాంటు పేవరు, టిప్పర్లు మరియు మెకానికల్ స్ప్రేయర్సు కలిగియుండి బిటుమన్ లేయర్స్‌ను హాట్‌మిక్స్ పద్ధతిలో చేయుటయందు తప్పనిసరిగా మంచి అనుభవమును కలిగియుండవలెను. టెండర్లు జారీచేయు అధికారి వారి తృప్తి మేరకు పైఅంశములను ధృవపరచెడి పత్రములను సమర్పించిన వారికే టెండరు షెడ్యూళ్లు యివ్వబడును. దరఖాస్తుదార్లు వారియొక్క నమోదు పత్రములను కూడ సమర్పించవలెను.

1. టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తులు తీసికొనుటకు ఆఖరు తేది : 21-5-90
2. టెండరు షెడ్యూళ్లు యిచ్చుతేది : 2-5-90 మరియు 30-5-90
3. మధ్యాహ్నం గం. 3.00వరకు (జా.ర.) పర్యవేక్షక ఇంజనీరువారి కార్యాలయమందు మరియు ప్రధాన యింజనీరు (జా.ర.) హైదరాబాదునందు టెండర్లు తీసుకొనుబడు తేది : 5-6-90
4. మధ్యాహ్నం గం. 3-30ని.లకు (జా.ర.) పర్యవేక్షక యింజనీరు వారి కార్యాలయము విశాఖపట్టణంలో టెండర్లు తెరువబడు తేది : 7-6-90

ఇతర షరతులలో ఎట్టి మార్పులేదు.

X X X X X X X,
పర్యవేక్షక ఇంజనీరు (ర.భ.) తరపున
జాతీయరహదారులు సర్కిల్, విశాఖపట్టణం.

పోస్టుద్వారా హిందీభాషనునేర్వండి

కరస్పాండెన్సుద్వారా హిందీభాషను బోధించేందుకు సెంట్రల్ హిందీ డైరెక్టరేటుకు దేశంలో ఎక్కడా మరొకశాఖ లేదు, ఈ కార్యం నిర్వహించడానికి మరొకసంస్థకు అధికారమివ్వలేదు.

ఈ క్రింద తెల్పిన హిందీ కరెస్పాండెన్స్ కోర్సులందు ప్రవేశం పొందడానికి హిందీ తమ మాతృభాష కాని 15 యేండ్ల వయస్సుకు పైబడిన భారతపౌరులు మరియు భారతదేశంలోనూ, విదేశాలలోనూ నివసిస్తున్న విదేశీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.ఈ రెండు కోర్సులు ఇంగ్లీషు తమిళం, మలయాళం మరియు బెంగాలీ భాషలద్వారా బోధించబడును.

(i)హిందీలో సర్టిఫికెట్‌కోర్సు (ప్రాథమిక) మరియు
(ii)హిందీలో డిప్లమాకోర్సు (హిందీ సర్టిఫికెట్ కోర్సుకు తర్వాత)

అర్హత: ఈ డైరెక్టరేట్‌చే నిర్వహించబడిన హిందీలో సర్టిఫికెట్ కోర్సు/ప్రవేశకోర్సునుగాని లేదా దేశీయాంగ మంత్రిత్వశాఖ నిర్వహించిన ప్రవీణకోర్సునందు ఉత్తీర్ణులైన దరఖాస్తుదారులు మాత్రమే ఈ డిప్లమాకోర్సునందు ప్రవేశం పొందుటకు అర్హులు. ఈ సర్టిఫికెట్‌కు మరియు డిప్లమాకోర్సులు క్రమంగా హిందీ ప్రవీణ మరియు హిందీ ప్రజ్ఞా కోర్సులకు సమానంగా పరిగణించబడును.

ఫీజు: ప్రతికోర్సుకు భారతదేశంలో నివసిస్తున్నవారినుండి రూ.50/-. విదేశాలలో నివసిస్తున్నవారినుండి 50 యు.ఎస్. డాలర్లు లేదా 30పౌండ్లు, లేదా రూ. 780/-లు రుసుముగా వసూలుచేస్తారు. ఈ రుసుమును క్రాసుచేసిన MICR ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా లేదా MICRబ్యాంకు డ్రాఫ్టులు రూపంలోగాని పెల్లించాలి. రుసుమును ఢిల్లీలో డైరెక్టర్, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్‌నకు చెల్లింపు చేయాలి. మనియార్డరు లేదా చెక్కులద్వారా పంపిన రుసుము అంగీకరించబడదు. అవసరమైన రుసుములేకుండా అందుకొన్న దరఖాస్తులు పూర్తిగా తిరస్కరించబడును.

ఈ క్రింద ఇచ్చిన నమూనాలో సాదా కాగితం మీద దరఖాస్తు చేయండి.

APPLICATION PROFORMA

Medium———

1. Name of the Applicant.
2. Name of the course.
3. Father's Name
4. Postal address with one separate address slip (in BlOCK LETTERS with PIN CODE)
5. Nationaiity.
6. Mother Tongue
7. Date of Birth.
8. Academic Qualifications.
9. particulars of No. of of MICR I.P.O. or MICR Bank Draft, amount and date.

Signature of the applicant with date

ముఖ్యగమనిక:

1. దరఖాస్తుఫారాలు పంపవలసిందిగా కోరే అభ్యర్థనలు ఈ డైరెక్టరేట్ పరిశీలించదు.
2. తాము దరఖాస్తుచేసిన బోధనభాషను(Medium for instruction) కవరు యొక్క కుడిపైపుమూలలో ఎర్రసిరాతో వ్రాయవలెను.

మీ దరఖాస్తును ఈ క్రింది చిరునామాకు పంపండి.

డిప్యూటీ డైరెక్టర్ (పిసి)
సెంట్రల్ హిందీ డైరెక్టరేట్, వెస్ట్‌బ్లాక్ నం.-VII,
ఆర్.కె. పురం,
న్యూఢిల్లీ-110 066
davp 511(4)90

ఋణ విమోచనకు దండావతే పథకం

వాషింగ్‌టన్, మే 8 : ప్రపంచంలో అతి తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నివారణకు "బ్రాడీ పథకం" అనబడే తప్పడు ఋణ సహాయ వ్యూహాన్ని, అత్యవసరంగా, తగు రీతిలో మెరుగుపరచవలసినదని, భారత ఆర్థిక మంత్రి శ్రీ మధు దండావతే ప్రపంచ బాంకి అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో గత రాత్రి గట్టిగా విజ్ఞప్తి చేశారు. 152 సభ్యదేశాల ఇంటెరియమ్ కమిటీ అనగా అంతర్జాతీయ ద్రవ్యనిధి విధాన నిర్ణాయక మండలి సమావేశంలో శ్రీ దండావతే మాట్లాడుతూ, అమెరికా ఖజానా మంత్రి శ్రీ నికోలాస్ బ్రాడీ పేరవపై గత ఏడాది చేపట్టబడిన బ్రాడీ పథకాన్ని దుయ్యబట్టారు. 1989లో ఋణ పరిస్థితిలో, మెరుగుదల అత్యంతహీనంగా వుందని శ్రీ దండావతే విమర్శించారు. మొత్తంపై ఋణం స్థాయి 1214 బిలియన్ డాలర్ల మేరకే మార్పులేకుండా వుందనీ, ఋణం తిరిగి చెల్లించటంలో ఇబ్బందులు ఎదుర్కొనే దేశాలకు సహాయంగా, వాణిజ్య బ్యాంకులు కొత్తగా ఋణాలను ఇచ్చేందుకు ఏమీ ముందుకు రాలేదనీ శ్రీ దండావతే విమర్శించారు. అట్లా వుండగా అటువంటి దేశాలకు వాణిజ్య బ్యాంకులు చేకూర్చే ఋణం, 1989లో 24 బిలియన్ డాలర్‌లకు తగ్గిపోయిందని, భారత ఆర్థిక మంత్రి విమర్శించగా ఋణవ్యూహం బలహీనపడి 1976 లగాయితు, 150 ఋణ రీషెడ్యూలింగ్ ఒప్పందాలు, 50 దేశాలకు సంబంధించి ఏర్పడ్డాయి. అయితే వాటిలో 5 మాత్రమే "తాజా" స్థాయికి వచ్చాయి.

ఈ వ్యూహంలో మూడు భాగాలు వున్నవి. ఇందులో నిర్మాణ సంబంధమైన సర్దుబాటు విధానం ఒక్కటే సమకూరింది. మిగిలిన రెండు భాగాలూ, సిద్ధించలేదు ఒకవేళ అవిచేకూరినా, చాలా స్వల్పస్థాయిలో మాత్రమే అవి వ్యక్తం అయినాయి, అని శ్రీ దండావతే వివరించారు.

ప్రపంచ బ్యాంకి అభివృద్ధికి కమిటీగా సమావేశంలో శ్రీ దండావతే నేడు ప్రసంగిస్తూ, భారతీయ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను గట్టిగా సమర్థించారు. "ఈ శతాబ్దం వెడలిపోయేలోగా, పేదరికం నిర్మూలనకు ప్రపంచదేశాలు పునరంకితం" అయేందుకు లక్ష్యంగా ఒక ఆరు సూత్రాల పథకాన్ని శ్రీ దండావతే ప్రపంచ బ్యాంకి సమావేశం ముందు సమర్పించారు. తన యీ పథకంలోని అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకై ఒక "నిర్దిష్ట ఆచరణాత్మక కార్యక్రమం" రూపొందించవలసిందని, బ్యాంకి విధాన నిర్ణాయక మండలికి ఆయన విజ్ఞప్తి చేశారు. దండావతే పథకంలో ఇతర అంశాలతోపాటుగా ఆర్థిక వనరులు ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు రాయితీలతో కూడిన సహాయంలో గణనీయంగా పెరుగుదలవుండేట్లు ఉద్దేశించబడింది. మానవ వనరుల అభివృద్ధి కోసం ప్రపంచ వ్యాప్త వైఖరి అవలంబించాలని కూడా ఆ పథకంలో ఉద్దేశించారు. అభివృద్ధికి దోహదం చేయడం సముచిత పాత్ర నిర్వహణకు అనువుగా, బహుళ పక్ష సంస్థలను పటిష్టంగావించాలని కూడా, ఆ పథకంలో ఉద్దేశించారు.

రెండు సంవత్సరాల కిందట, ప్రశంసనీయమైన పొరవ తీసుకొన్నందుకు ప్రపంచ బ్యాంకి ఛైర్మన్ శ్రీ బార్బర్ కినాబిల్‌ను శ్రీ దండావతే ప్రశంసించారు.

2విమానాల కొనుగోలు

న్యూఢిల్లీ, మే 8 : 1990-91లో ఏయిర్ ఇండియా రు 217.81 కోట్లు ఖరీదు చేసే రెండు ఎ-310 విమానాలను సమకూర్చుకుంటుందని విమానయాన శాఖ మంత్రి శ్రీ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ మంగళవారం లోక్‌సభకు తెలియజేశారు.

ఈ విమానాలను భారత్-రష్యా, భారత్-జపాన్, భారత్-థాయిలాండ్, భారత్- గల్ఫ్‌దేశాల రూట్లలో నడపాలనే ప్రతిపాదన వున్నట్లు ఆయన తెలిపారు.

ఈవిమానాలు నడపడం వల్ల 1990-91లో రు. 6-25 కోట్ల లాభాలు వస్తాయని ఏయిర్ ఇండియా భావిస్తోంది.

1987-88లో ఏయిర్ ఇండియా సంస్థ రు 43-41 కోట్ల నష్టంపై నడవా 1988-89లో అది రు 43.31 కోట్ల నికరలాభాన్ని సమకూర్చుకుందని శ్రీ ఖాన్ తెలిపారు. ఇటీవల ఏయిర్ ఇండియా బోర్డు తన సంస్థను పునర్‌వ్యవస్థీకరించడానికి ఒప్పుకుందని శ్రీ ఖాన్ తెలిపారు. పునర్‌వ్యవస్థీకరణను అమలు చేయడానికి లాంఛనాల విషయంలో పని సాగుతోందని రెండు డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్లు, నలుగురు డైరెక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని ఆయన తెలిపారు.

విద్యుత్ మండలి అధ్యక్షునిగా పదవీస్వీకారంచేసిన అనంతరం విద్యుత్‌శాఖమంత్రి శ్రీ రోశయ్యను కలుసుకున్న శ్రీ వి.వి. రెడ్డి

గట్టుమీద తిమింగలం గిలగిల

కావలి, మే 8 (నవవార్త) : ఒడ్డుకొచ్చి తిరిగి వెనక్కు వెళ్లలేకపోయిన తిమింగలం ఇసుకలో కూరుకుపోయిన కారణంగా సజీవంగా వుండి కొన్ని గంటల అనంతరం చనిపోయింది.

కావలికి సమీపాన గల రామాయపట్నం సముద్రపు ఒడ్డుకు తెల్లవారు జాము సమయంలో తిమింగలం కొట్టుకొచ్చిన విషయం పాఠకులకు తెలుసు. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో ఎన్నడూ ఈ ప్రాంతాలలో ఇలాంటి తిమింగలాన్ని చూడని, వేలాది జనం తిరునాళ్లలాగా రామాయపట్నం ఎగబడ్డారు. జాతీయ రహదారిపై ప్రకాశం జిల్లా అంచున వున్న తెట్టుగ్రామం నుండి 5 కిలోమీటర్ల దూరం రావడానికి ఎండలో ప్రజలు ఎన్నో అగచాట్లు పడివచ్చినా కనీసంవారు తిలకించేందుకు కూడా అవకాశం లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్లారు.

సజీవంగా వున్న తిమింగలాన్ని సంరక్షించేందుకు కొందరు ఆ ప్రాంతానికి చెందిన యువకులు చేసిన ప్రయత్నం విఫలమైంది. రామాయపట్నం 'లైట్ హౌస్' ఎదురుగా ఇసుకలో చిక్కుకొన్న తిమింగలం సగభాగం అలలపై తేలియాడుతూ కనిపించింది. ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ గ్రీష్మతాపానికి తాళలేక చనిపోయివుంటుందని కొందరు తెలిపారు. 35 అడుగులు పొడవు, 40 అడుగులు ఎత్తు, షుమారు 6 టన్నుల బరువున్న ఈ అరుదైన తిమింగలం మృతదేహాన్ని మూడు ముక్కలుగా ఆప్రాంతంవారే గొడ్డళ్లతో, మొద్దుకత్తులతో, కొడవళ్లతో నరికారు. కొందరు ఆతిమింగలం కడుపులో విలువైన సముద్రం సంపద వుంటుందని, మరికొందరు వజ్రాలు, వైఢూర్యాలు, ముత్యాలు వుంటాయని, తిమింగలం కడుపులో విలువైన నూనె లభ్యమవుతుందని కొద్ది వ్యవధిలో ఎవరికి తోచిన రీతిలో ఒకరికి చెప్పకుండా మరియొకరు ఈ అన్వేషణ ప్రారంభించారు. దాంతో ప్రేగులు, పొట్ట తెగకొట్టడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం ప్రబలడంతో వచ్చిన ప్రజలు ముఖానికి గుడ్డలు కట్టుకొని చూశారు. మరికొందరు ఆదుర్వాసనకు వాంతులు చేసుకున్నారు.. ఈ తిమింగలాన్ని ఈ దశలో చూడడానికి జనం ఎగబడ్డారు. సాధారణంగా తెట్టునుంచి రామాయపట్నంకు ఆటో చార్జి 1-50 రు వుండగా, ఆ దినం 3 రూపాయలుగా వసూలు చేశారు. బస్సులన్నీ జనంతో కిక్కిరిసి పోయాయి. పాదనడకన వెళ్లిన వారూ వున్నారు.

ఏనుగు చర్మంలా మందంగా వున్న తిమింగలంపై పొర నల్లగాను, కడుపు క్రింద భాగాన సిమెంటు రంగు చారలు కలిగియుంది. పసిఫిక్ మహాసముద్రంలో ఎక్కువగా వుండే తిమింగలాలు బంగాళాఖాతంలో చాలా అరుదుగా కనబడతాయని గతంలో ఒకసారి మెరినా బీచ్ ఒడ్డుకు మూడు తిమింగలాలు కొట్టుకొచ్చినట్లు మత్స్యశాఖకు చెందిన ఒక అధికారి చెప్పారు. సాధారణంగా తిమింగలాలు ఒడ్డుకు రావడం అరుదని మనుషులు ఆత్మహత్య చేసుకొనేలా తిమింగలాలు కూడా ఆ ఉద్దేశంతో తిమింగాల గుంపునుండి విడిపోయి అప్పుడప్పుడు ఈ విధంగా ఒడ్డుకు చేరి మృతి చెందుతాయని తెలిపారు. అయితే తిమింగలం 'మమ్మల్' జాతికి చెందినదని కంటికి కనబడని మొక్కల్ని అది ఆహారంగా తీసుకొంటుందని. దీని చర్మానికి కండరానికి మధ్య 'బ్లబ్బర్' అనే పొర ఎంతో విలువైందని, అందు కొరకు మత్స్యకారులు దాన్ని చంపి వుండవచ్చనే అనుమానాన్ని ఆ అధికారి వ్యక్తం చేశారు. కొన్ని తిమింగలాలు ప్రత్యేకమైన ఇంద్రియం కల్గి వుంటాయని, అది ఔషధాలలో ఉపయోగపడే విలువైన 'స్పెరమ్‌గా' పేర్కొన్నారు. ఒడ్డుకు చేరిన తిమింగలాన్ని రక్షించడం, దాని దేహాన్ని నిల్వచేయడం అసాధ్యమని కొన్ని గంటల వ్యవధి తర్వాత దుర్వాసన ప్రారంభమై అది చెడిపోవడం జరుగుతుందని తెలిసింది. ప్రకాశం జిల్లాకుచెందిన ప్రాంతమైన కారణంగా ఈ ప్రాంతం మత్స్యశాఖ అధికారులు అక్కడకు వెళ్ళలేదని ఆ తిమింగలాన్ని చూడలేదని తెలిసింది. ప్రకాశం జిల్లాకు చెందిన రెవిన్యూ అధికారులు రామాయపట్నం చేరి ముక్కలుగా చేసిన తిమింగలాన్ని ఒడ్డున పెద్దగుంటలు తీసిపూడ్చి పెట్టినట్లు తెలిసింది.

ఆ తిమింగలం ఏ జాతికి చెందినదో అందులో విలువైన పదార్థాలు ఏమేమున్నాయో తెలుసుకొనేందుకు మత్స్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు వెళ్లి వుండే ఉపయోగకరంగా వుండేదని, అయితే వార్త పూర్తిగా బయటకు రాకముందే స్థానికులు ముక్కలు చేయడం కారణంగా ఎవ్వరూ వెళ్లలేకపోయారని ఆ ప్రాంతం చూసొచ్చిన వేలాది జనం విమర్శించారు.

ప్రెస్ కార్మికుల సమ్మె నోటీసు

విజయవాడ, మే 8 : [నవవార్త] : ప్రెస్ కార్మికులకు కాంట్రాక్టు పద్ధతి రద్దు చేసి నెలవారీ జీతాలను ఏర్పరచాలని, ప్రస్తుతమున్న జీతంపై 150 రూపాయలు పెంచాలని కోరుతూ ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ ప్రెస్ కార్మికుల సంఘం సమ్మె చేయడానికి నిర్ణయించింది.

ఇటీవల లెనిన్ భవన్‌లో శ్రీ కె. శేఖర్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ తీర్మానాలను ప్రెస్ యజమానులు తిరస్కరించినందువల్ల సమ్మెలోకి దిగాలని నిర్ణయం చేసినట్లు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎ.ఐ.టి.యు.సి.కి వ్యతిరేకంగా సి.ఐ.టి.యు. అనుబంధ కార్మిక సంఘ మరొక తీర్మానం చేయడం వల్ల కార్మికులు నష్టపోయే ప్రమాదముందని, కార్మికులు సాగిస్తున్న పోరాటానికి సహకరించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

స్వంత మండలాలకు టీచర్లు

విజయవాడ మే 8 : నవవార్త] : పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు స్వంత మండలాలలో పని చేయడానికి అనుమతిస్తూ ప్రభుత్వ పంచాయితీరాజ్ శాఖ ఈనెల 3వ తేదీన ఉత్తర్వు జారీ చేసిందని, లోగడ రెవిన్యూ డివిజన్ దాటి బదిలీ చేయాలనే దానిని తొలగిస్తూ సోమవారం అసాధారణ గజెట్‌లో ప్రభుత్వం ప్రకటించిందని యు.టి. ఎఫ్.అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు రామిరెడ్డి, ఎ. వెంకటస్వామిలు ఒక ప్రకటనలో తెలిపారు.

పాము కాటుకు వ్యక్తి బలి

వెంకటగిరి, మే 8 [నవవార్త] బాలాయపల్లి మండలం నిడిగల్లు గ్రామంలో శ్రీ పి. రామయ్య (45) అనే వ్యక్తి పాముకాటుకు గురై చనిపోయాడు. శనివారం ఈ సంఘటన జరిగింది. గొర్రెల దొడ్డి వద్ద కాపలాగా పడుకొని వుండగా రామయ్య పాము కాటుకు గురయినట్లు తెలిసింది.

భారత, రామాయణాల దివ్యస్ఫూర్తి

బొంబాయి, మే 8 : భారతీయుల ప్రముఖ పురాణేతిహాసాలు భారత, రామాయణాల ద్వారా స్ఫూర్తిని, మహత్తర ఉత్తేజాన్నిపొందాలని, ఆ రెండు మహా గ్రంధాలలోను సర్వకాల సమయోచితమైన సుధర్మం నిక్షిప్తం అయి వుందనీ, శ్రీ కంచికామకోటి పీఠం జగద్గురు శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి ఉద్బోధించారు.

ఇచట భారతీయ విద్యాభవన్ వారి ఆధ్వర్యాన సోమవారంనాడు కంచి పరమాచార్య జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతిస్వామి వారి 97వ జయంతి ఉత్సవాల సభలో ప్రసంగిస్తూ, ఈ రెండు పురాణేతిహాసాలలో సార్వజనీన సమ్మతమైన మహత్తర విషయాలు వున్నవనీ, ఆ గ్రంధాలు సోవియట్ యూనియన్‌లోను, చైనాలోను కూడా చాలా ఆదరాభిమానపాత్రాలేనని అభిభాషించారు. ఈ ప్రాచీన సద్‌గ్రంధాల సందేశాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని తమ గురువర్యులు అభిలషించారు. అయితే, యీ జెట్ యుగంలో చిక్కుకొన్న మనిషికి, యిటువంటి ప్రవచనాలను వినేతీరిక, వ్యవధి వుండటం లేదని ఆయన ఎత్తిపొడుపుగా అన్నారు.

ప్రారంభంలో శ్రీ కంచిపీఠాధిపతి, శ్రీ అనాదిచంద్ర ముఖర్జీకి సర్వోత్తమ ఆచార్య అవార్డును ప్రదానం చేశారు. శ్రీ కె. లక్ష్మీనరసింహకు, శ్రీమతి కుప్‌పా మంగేష్ దల్వాకి, విశిష్ట ఆచార్య అవార్డును ప్రదానం చేశారు.

దూరదర్శన్‌లో టెలిసీరియల్ మహాభారత్ చిత్ర నిర్మాత శ్రీ బి.ఆర్. చోప్రాకు "మహా భారత ప్రదర్శన చక్రవర్తి" అనే విశిష్టమైన బిరుదును కూడా శ్రీ జయేంద్రసరస్వతి ప్రదానం చేశారు.

దేశంలో పోగొట్టుకొనిన ఘనతను తిరిగి "ధర్మ" ప్రచార అవలంబనల ద్వారానే సంపాదించటం సాధ్యం అని శ్రీ కంచికామకోటి పీఠాధిపతి స్పష్టీకరించారు.

నెల్లూరు జిల్లాలో 28వేలమంది తరలింపు

నెల్లూరు, మే 8 (నవవార్త) : నెల్లూరు జిల్లా తీరప్రాంతంలోని 82 గ్రామాల నుంచి 28 వేల మందిని సురక్షితప్రాంతాలకు తరలించినట్లు జిల్లా అధికార్లు తెలియజేశారు.

జిల్లా అంతటా ఒక మోస్తరుగా వర్షం పడుతున్నా ఈదురుగాలులు మాత్రం పెద్దపెట్టున వీస్తున్నాయి.

కావలి డివిజన్‌లో పెద్ద సంఖ్యలో పూరిండ్లుదెబ్బతిన్నట్లు వార్తలు అందాయి.

తీరప్రాంతాల వారిని తరలించేందుకు 145 బృందాలు పనిచేస్తున్నాయి. 120 బస్సులు, లారీలు వాడుతున్నారు.

70 సహాయక శిబిరాలు ఏర్పాటయ్యాయి.

దెబ్బతిన్నవాటిని లెక్కింపుచేసేందుకు 30 బృందాలు, చెట్లు వగైరా పడిపోతే తొలగించేందుకు 20 బృందాలు, 30 వైద్యబృందాలు, 130 పారావైద్యసిబ్బంది బృందాలు, 15 పంచాయితీరాజ్, 14 రోడ్లు భవనాల బృందాలు, 25 పశు సంవర్ధక సిబ్బంది బృందాలు ఏర్పాటయ్యాయి.

కావలి వద్ద తుఫాను తీరాన్ని దాటుతున్నదని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

నక్సల్స్‌చే ఇరువురి వధ

హైదరాబాదు, మే 8 : చిత్తూరు జిల్లాకు చెందిన మదనపల్లె డివిజన్‌లోని చోయిదశ మందరం గ్రామంలో మంగళవారం తెల్లవారుఝామున నక్సలైట్లు ఇద్దరు వ్యక్తులను గొడ్డళ్లతో నరికి హత్యచేశారు. ఈ సంఘటనలో మరో ఇరువురు గాయపడ్డారు.

దాదాపు 25 మంది నక్సలైట్లు శివప్పనాయుడు అనే వ్యక్తి ఇంటిపై దాడి జరిపి అతనిని, మరొక వ్యక్తిని గొడ్డళ్లతో నరికి హతమార్చారు. నక్సలైట్లు మరో ఇద్దరిని గాయపరచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

రు1.8లక్షలు లూటీ

చండీఘర్, మే 8 : పంజాబ్‌లో సోమవారం రాత్రినుండి జరిగిన వివిధ సంఘటనలలో ఉగ్రవాదులు ఐదుగురిని కాల్చి చంపారు. కాగా భద్రతాదళ సిబ్బంది నలుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. రోపార్ జిల్లాకు చెందిన మొహాలీలో ఇరువురు ఉగ్రవాదులు ఔషధాలను తయారుచేసే ఒక కర్మాగారం నుండి లక్షా 80 వేల రూపాయలను లూటీ చేశారు.

అగ్రకులాలవారు అణగద్రొక్కుతున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8 : రాష్ట్రంలో హరిజన, గిరిజన, బలహీన వర్గాలను ఒక పథకం, ప్రకారం అగ్రకులాల నాయకులు అణగద్రొక్కుతున్నారని నగర మేయర్ శ్రీ ఉల్లంపల్లిపోచయ్య అన్నారు.

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కీ.శే. దామోదరం సంజీవయ్య 18వ వర్ధంతి సభలో మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటూ పై విధంగా అన్నారు. హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన అభ్యర్థులు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు అవుతున్నప్పటికీ వారు గతాన్ని విస్మరించడం పట్ల ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత జాతిప్రజలకోసం శ్రీ సంజీవయ్య అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు. గత నెల టాంక్‌బండ వద్ద జరిగిన అంబేద్కర్ శతజయంతి కార్యక్రమానికి తనను ఆహ్వానించకుండా అవమానపరిచారని ఆయన అన్నారు. హరిజనుడననే ఉద్దేశ్యంతోనే తనను ఆహ్వానించలేదని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి డా. చెన్నారెడ్డికి అంబేద్కర్‌కు పూలమాల వేసే అర్హత ఎక్కడిదని శ్రీ పోచయ్య ప్రశ్నించారు.

హరిజన వర్గానికి చెందిన శ్రీ మల్లు అనంతరాములు కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థానానికి ఎదిగాడనే అసూయతో ఆయనను అగ్రవర్ణాలవారు పథకం ప్రకారం చంపివేశారని శ్రీ పోచయ్య ఆరోపించారు. శ్రీ సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవల జ్ఞాపకార్థం నగరంలో "ఆర్చి"లను నిర్మించగలమని శ్రీ పోచయ్య హామీ ఇచ్చారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి దామోదరం సంజీవయ్య కార్యదీక్షతో అకుంఠిత కృషి ఆదర్శమైన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలను, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా, మంత్రిగా, కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా శ్రీ సంజీవయ్య అందర్నీ కలుపుకుని వచ్చిన వ్యక్తి అని అన్నారు.

ఈ సమావేశంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎం.ఎల్.ఏ. శ్రీ నరసింగరావుతో పాటు పలువురు హరిజన నాయకులు పాల్గొన్నారు.

ఆకాశవాణి

బుధవారం
9-5-90

ఉదయం

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-15: లలిత సంగీతం
1-30: గ్రామసీమలు

సాయంత్రం

5-30: యువవాణి
6-25: పల్లెసీమలు
7-15: వ్యవసాయ పాఠశాల
8-00: జానపదగీతాలు
8-15: సంగీత శిక్షణ
9-15: పద్యపఠనం
9-30: గౌతమబుద్ధ- నాటిక
10-00: హరికథ



బుధవారం
9-5-90

హైదరాబాద్

ఉదయం

7-00: ఉదయం ప్రసారాలు

మధ్యాహ్నం

1-00: మధ్యాహ్న ప్రసారాలు

సాయంత్రం

5-30: పిల్లల కార్యక్రమం
6-00: సమర్పిత కార్యక్రమం
6-30: స్త్రీల కార్యక్రమం
7-00: సమర్పిత కార్యక్రమం
7-30: తెలుగులో వార్తలు
7-45: జాబులు- జవాబులు
8-05: చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8-40: సమాచార్
9-00: జమీన్ (సీరియల్)
9-30: ఆంగ్లంలో వార్తలు
9-50: సంసద్ సమాచార్
10-00: వర్తమాన పరిస్థితులు
10-30: పార్లమెంట్ మ్యాన్
10-40: బుద్ధపూర్ణిమ
11-00: గోపాలకృష్ణ గోఖలే
11-45: యూరోపియన్ కప్ ఫుట్‌బాల్ ఫైనల్స్ (స్వీడన్ నుంచి ప్రత్యక్ష ప్రసారం)

ప్రొఫెసర్ దంపతుల మృతదేహాలు లభ్యం

జమ్ము, మే 8 : రెండు రోజుల క్రితం ఉగ్రవాదులచే అపహరణకు గురయిన ప్రొఫెసర్ కుందన్‌లాల్ గంజూ, ఆయన భార్య మృతదేహాలు జీలం నది ఒడ్డున కనిపించాయి. ఈ అపహరణతో హత్యలతో రక్షక దళాలు ఉగ్రవాదుల కోసం ప్రతి ఇంటినీ సోదా చేసారు.

ఈ సోదాలో ఒక మహిళా బృందం కూడా పాల్గొన్నది. శ్రీ గంజూ సోపూర్ వ్యవసాయ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

అంతర్ రాష్ట్ర దోపిడీ ముఠా అరెస్టు

రాజమండ్రి, మే 8 : రాష్ట్రంలో పలుచోట్ల దోపిడీలు చేసిన అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురు చోరులను రాజమండ్రి పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన కుప్పస్వామి (23), సుబ్బయ్య మణి (25), షేక్ సలీం (23), విశ్వనాధన్ జగన్నాధన్, కేరళకు చెందిన ఫెర్నాండెజ్‌లను అరెస్టు చేశారు.

మెక్సికోసిటి, మే 8

చర్చి సమస్యలు చర్చించటానికి ఏర్పాటు అయ్యే ఎనిమిదిరోజుల సదస్సులో పాల్గొనడానికి 2 వ పోప్ జాన్‌పాల్ నరియాచి సిరినాడెకు చేరుకున్నారు.

దినఫలం

బుధవారం 9-5-1990

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. వైశాఖ మాసం, శు. పూర్ణిమ, బుధవారం.

1990వ సం. మే 9, బుధవారం, బుధ: శు. పూర్ణిమ: రా. 1-01, స్వాతి: ప. 2-33, వర్జ్యం: రా. 8-50 మొదలు 10-38 వరకు.

1990వ సం. మే 10, గురువారం, గురు: బ. పాడ్యమి: రా. 3-25, విశాఖ: సా. 5-29. వర్జ్యం: రా. 9-58 మొదలు 11-46 వరకు.

మేషం : వ్యాపారం సుకరంగా సాగుతుంది. రచయితలకు గాయక, ఛాయాగ్రాహక వర్గానికి, దర్శక నిర్మాతలకు అనుకూల సమయం, గమనించండి.

వృషభం : శుభదాయకం, వృత్తియందు మేలు చెప్పవచ్చు రాజకీయంగా మేలు చేకూరనున్నది. వ్యవహారరీత్యా అనుకూలత యున్నది. కళాసాహితీరంగాన మేలున్నది, గ్రహించండి.

మిధునం : దినాంతాన ఏదో మేలున్నది. ఆరోగ్యవృద్ధి, ఒకానొక వ్యవహారాన ఆనందదాయకమైన దినంగా మీరే గ్రహిస్తారు.

కర్కాటకం : వృత్తియందు పెంపు చేకూరుట, వ్యాపారమందు వృద్ధిచేకూరుట, సభామర్యాద, ఉద్యోగమందు పెంపు, కాని వర్గం కొంతలో కొంత అణగియుండుట గమనిస్తారు.

సింహం : ధనలోపంలేదు. ఆదాయమందు పెంపు ఎలా సంభవమో, మీరే గ్రహిస్తారు. స్త్రీయందు పెంపుచేకూరుట, రాజకీయమందు మేలున్నది.

కన్య : విద్యావేత్తల సహాయమున్నది. మీయింట ఏదో మేలు చేకూరనున్నది. బంధువర్గాన్ని ఆదరించవలసిన సమయం. కళారంగానవృద్ధి.

తుల : ధనవంతుల సహాయమున్నది. కుటుంబానందమున్నది. అపూర్వ వస్తుసేకరణయున్నది. క్రయవిక్రయాన లాభమున్నది. గ్రహించాలి.

వృశ్చికం : ఇది, శుభదినం. వృత్తియందు పెంపు చెప్పవచ్చు. నూతనాంశాలు తెలిసికొంటారు. మీ ఆదాయమందు పెంపు, ఆరోగ్యవృద్ధి.

ధనుస్సు : ధనలోపంలేదుగాని, అధిక వ్యయం తప్పనిసరి అవుతుంది. రాజకీయంగా మేలు. సుఖశాంతులు, ఆదాయమందు పెంపు, గ్రహించాలి.

మకరం : ధనలోపంలేదు. వ్యాపారమందు మేలే, నూతన వ్యవహారాలు అనుకూలం, సభామర్యాదయున్నది. దూరబంధువులు యింటికి రానున్నారు.

కుంభం : వ్యాపారలాభం, వ్యవహార విజయం, రాజకీయమందు అనుకూలం, స్త్రీయందు పెంపు, రాజకీయరంగాన ప్రతిభ రాణింపనున్నది.

మీనం : బంధుమిత్ర సమాగమం. రాజకీయరంగానుకూలత విద్యావేత్తల సహాయం, యత్నకార్యసిద్ధి, కుటుంబానందానికి ఆస్కారం.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

దోపిడీకి గురైన పెళ్లిబృందం

పిడుగురాళ్ల, మే 8 (నవవార్త) : సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో బ్రాహ్మణపల్లినుండి సత్తెనపల్లివైపుకు తరలివెళుతున్న పెండ్లివారి లారీని, రాజుపాలెం మండలం, కోటనెమలిపురి 'పిల్లివాగు' వద్ద రహదారికి అడ్డంగా రాళ్లు పెట్టి నిలిపివేసి దోపిడీ చేశారు.

ఆదివారం బ్రాహ్మణపల్లిలో పెండ్లి కార్యక్రమాలు పూర్తిచేసుకొని, మగపెళ్లివారి ఇంటికి రెండు లారీలలో ఒక లారీలో పురుషులు ఒక లారీలో స్త్రీలు బయలుదేరారు. కోటనెమలిపురి దాపులోని 'పిల్లివాగు' వద్దకు స్త్రీలు వున్న లారీ ముందుగా దూసుకువచ్చింది. పురుషుల లారీ వేగం తగ్గివెనుకబడిపోయిన నేపథ్యంలో ఇరుకుగా వున్న వాగు బ్రిడ్జిపై రోడ్డుకడ్డంగా రాళ్లుపెట్టి దుండగులు లారీని ఆపారు. అనంతరం కర్రలు, మారణాయుధాలు చేతబూనిన ఏడుగురు దుండగులు, లారీలో వున్న స్త్రీలను బెదిరించి దోచుకోవడం ప్రారంభించారు. ఇంతలో వెనుకనే వస్తున్న పురుషుల లారీ చేరువై పరిస్థితిని గమనించి కేకలు వేయడంతో, దుండగులు పుడాయించారు. సుమారు రు. 50 వేల దాకా దోపిడీ జరిగినట్లు తెలిసింది. దోపిడీకి గురైనవారు పోలీసు ఫిర్యాదు చేయలేదు.

ఇటీవల గుంటూరు జిల్లా నర్సరావుపేట డివిజన్‌లు పెరుగుతున్న దారి దోపిడీలకు ప్రజలు భయపడి సూర్యాస్తమయమైతే ప్రయాణం చేయటానికి భయపడుతున్నారు. ఇప్పటి వరకూ రాత్రి వేళలందు మాత్రమే జరుగుతున్న దోపిడీలు ఇటీవల, రామాపురం పెండ్లికి వెళుతున్న టాక్సీని పట్టపగలు ఆపి చేసిన దోపిడీ పరాకాష్టనందుకుంది. ఈ క్రమంలో దోపిడీలను అపుటకు పోలీసుల ప్రయత్నాలు ముగ్యింగా వున్నాయి. దోపిడీలను నిరోధించుటకు 'ఫ్లైంగ్' స్క్వాడ్‌లను అన్ని రహదారులపై ఏర్పాటు చేసి నిఘాలను పెంచవలసిన అవసరం ఎంతైనా వుందని, అంతేకాక రాత్రులందు ప్రయాణించే ప్రతిబస్సునందు పోలీసులను రక్షణగా ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

నూరుశాతం పన్నుల వసూలు

వేమూరు, మే 8 (నవవార్త): వేమూరు మండల పరిధిలోని జబిజేపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన 89-90 సంవత్సరపు పన్నులు నూటికి నూరుశాతం వసూలైనట్లు, సర్పంచ్ శ్రీ చుక్కపల్లి సూర్యనారాయణ తెలిపారు.

కరెంటుకోత-రైతులకువాత

వేమూరు, మే 8 (నవవార్త): విద్యుత్‌కోత అధికంగా ఉండటంవల్ల కొల్లూరు మండలంలోని 23 గ్రామాలలోని మెట్ట భూముల రైతులు అధిక నష్టానికి గురౌతున్నారు. కూరగాయ పంటలైన సొర, బెండ, దోస, అరటి తోటలకు సమయానికి నీరందక, పంట కొచ్చిన చెట్లు ఎండుట, పూతరాలుట, కాయలు ఇలకరమకొని పోతున్నాయి. పండిన కాయను కోయకుండానే నష్టపడుతున్నారు.

చెఱకు నాటిన వారికి, కొత్తగా మాగాణి భూముల్లో నారుమళ్లకు నీరు పెట్టుకోదలచినవారు కూడా అదును తప్పటవల్ల నష్టపడవలసి వస్తోంది. రైతుల ఇబ్బందులను గమనించి వారికి తగిన విధంగా కరెంటును సరఫరా చేసి, సహకరించవలసిందిగా రైతుసంఘనాయకుడు, కొల్లూరు మండలాధ్యక్షులు శ్రీ ఎ. కృపానందం ప్రభుత్వాన్ని కోరారు.

తుఫాను ప్రభావంవల్ల రైతులకు తీరనినష్టం

దుగ్గిరాల, మే 8 (నవవార్త): సోమవారంనాడు బంగాళాఖాతంలోఏర్పడ్డ పెనుతుపాను కారణంగా దుగ్గిరాల నియోజకవర్గంలో పలుచోట్ల ఉదయం 7 గంటలనుండి జడివాన, గాలులు వీచటంతో కొన్నిచోట్ల పూరిండ్లు, గడ్డివాములు, చెట్లు చెదురు కావటంతో ప్రజలు అనేక ఇక్కట్లకు గురైనారు. గ్రీష్మతాపాన్ని సేదతీర్చేదిలా తుపాను వల్ల చల్లదనంగా ఉన్నా, ప్రజలు ఏమి ప్రమాదం సంభవిస్తోందోనన్న భయాందోళనతో సురక్షిత ప్రాంతాలకు సామాను చేరవేసుకొన్న సంఘటనలు కృష్ణానది పరీవాహక లంక గ్రామాలలో కనిపించాయి. దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు మండలాలలో అరటితోటలు దెబ్బతిన్నాయి. చిలువూరు తదితర చోట్ల సపోటా, నిమ్మ, తమలపాకు తోటలకు నష్టం ఏర్పడింది. ఇటుక పరిశ్రమకు తీవ్రనష్టం ఏర్పడిందని యజమానులు వాపోయారు. కొల్లూరు మండలంలోని ఆదులంక గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు రక్షణ కల్పించటంతోపాటు, ఏ విపత్తు సంభవించినా యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకొనేందుకు సకల ఏర్పాట్లు చేసినట్లు తెనాలి సబ్ కలెక్టర్ శ్రీ రాజీవ్ ఆర్. మిశ్రా తెలిపారు. తుపాను ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు ఎన్. ఎస్. ఎస్. డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎన్. వి. సుబ్బారావును నియమించామని, పోతార్లంక, పెదలంక, పెదపాలెం, తడికలపూడి, రావిలంక తదితర గ్రామాలలోని ప్రజలను అప్రమత్తంచేసామని శ్రీ మిశ్రా చెప్పారు. కర్లపాలెం, బాపట్ల, నిజాంపట్నం, రేపల్లె ప్రాంతాలలోని సముద్రతీర ప్రాంత ప్రజానీకానికి అవసరమైన సహాయ చర్యలు చేపట్టేందుకు అధికారులను ఆదేశించామని వైర్లెస్ సెట్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తుపాను పరిస్థితి తెలియచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

బొటజంగాలపాలెంలో అక్షరాస్యతా కార్యక్రమం

సబ్బవరం, మే 8 : (నవవార్త) : స్థానిక మండలం బొటజంగాలపాలెం గ్రామంలో సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన సామూహిక నిరక్షరాస్యతా నిర్మూలన ముగింపు సమావేశం ఇటీవల జరిగింది.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సబ్బవరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. నారాయణభట్లు మాట్లాడుతూ సబ్బవరం కాలేజీ ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు 4 వ క్యాంపుగా బొటజంగాలపాలెం గ్రామాన్ని ఎంపికచేసి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో నిరక్షరాస్యులను నూరుశాతం అక్షరాస్యులుగా చేయాలనే దృఢసంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.

తర్వాత సబ్బవరం కాలేజీ ఎన్. ఎస్. ఎస్. విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ గ్రామంలోని నిరక్షరాస్యుల వివరాలు తెలియజేశారు.

పూడికలు తీయించరు

చివరి భూములకు నీరివ్వరు

పిడుగురాళ్ల, మే 8 (నవవార్త) : కేవలం, నెలరోజులలో నారుమళ్లకు నీళ్లు వదలమండగా, ఇంతవరకు కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలిగించే కార్యక్రమానికి ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం పట్ల పిడుగురాళ్ల మండలం చినఅగ్రహారం సర్పంచ్ శ్రీ తమ్మిశెట్టి వీర్లంకయ్య విమర్శించారు.

ఆకురాజుపల్లి మేజరు, దాని అనుసంధానమైన కాలువలలో పూడిక పేరుకుపోయింది. కాలువ చివరి భూములకు నీళ్లందడంలేదని, ఈ సంవత్సరం కాలువ దగ్గరి భూములకు కూడా సరిగా నీరందలేదని, ప్రస్తుత రబీకి నీరందక ఆరుతడిగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సాగుచేసిన వేరుశెనగ పంట కూడా సరిగ్గా రైతు చేతికి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతు రబీలో పూర్తి నష్టాలపాలై పరిస్థితి డోలాయమానంలో వుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో నీరు సరఫరాకాక భూములకు నీరు పెట్టుకొనే సందర్భాలలో, నీటి ఘర్షణలు ప్రారంభమై, హత్యలు చేసుకొనే స్థాయికి చేరుతున్నాయని, ఆయన ఆందోళన వ్యక్తపరిచారు.

కాలువలలోని పూడిక తీసి, పూర్తి స్థాయిలో నీరందని పక్షంలో రాబోయే 'ఖరీఫ్' పంటకూడా రైతు చేతికి దక్కదని, ఇప్పటికే నష్టాలపాలైన రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని భవిష్యత్తును గురించి తెలిపారు. రాజకీయనాయకులు, శాసనసభ్యులు ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడమే కాని, రైతుకు విషమ సమస్యగావున్న నీటి సమస్యపై పరిష్కార మార్గానికి దృష్టి సారించడంలేన్నారు.

సంబంధిత శాఖ, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కాలవల పూడికలను తీసే చర్యలను సత్వరమే చేపట్టి, రైతును ఆదుకోవాలని గ్రామాలలో పెరుగుతున్న నీటి తగువులను నిరోధించాలని ఆయన డిమాండ్ చేశారు.

శాసనసభ్యులు కూడా రైతుల నీటి సమస్యపై తమ సొంత కార్యక్రమంగా శ్రద్ధతో ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలని ఆయన కోరారు.

అట్లు, చేయనియెడల రాజకీయ నాయకులను ప్రజాప్రతినిధులను, గ్రామాలలోని రైతులు నిలదీసే పరిస్థితులు ఉత్పన్నం కాగలవని ఆయన హెచ్చరించారు.

సువర్ణముఖీ నదిపై వంతెనకు నిధులు

రేగిడి, మే 8 : (నవవార్త): సుమారు వంద గ్రామ ప్రజలకు రహదారి సౌకర్యాన్ని కల్పించే వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని వంగర గ్రామ సర్పంచ్ శ్రీ బొత్సా వాసుదేవరావు నాయుడు తెలిపారు.

ఈ వంతెన వంగర మండలం మడ్డువలస గ్రామ వద్ద గల సువర్ణముఖి నదిపై నిర్మాణం జరుగునని అందుకు 40 లక్షల రూపాయలు నిధులు విడుదలైనట్లు ఆయన వివరించారు.

కాల్పులకు కారణాలెట్టివనిన....

నెల్లూరు, మే 8 (నవవార్త): నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం మండల పరిధిలోగల ఇదిమిపల్లిలో గత ఆదివారం వేకువజామున జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు మృతిచెందడంపై, ఆ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గట్టి పోలీస్ బందోబస్తును, పోలీస్ ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. డి. ఎస్. పి. శ్రీ ఆదెప్ప పోలీస్ పికెట్లను ఏర్పాటు చేసుకొని ఆ గ్రామంలోనే ఉన్నారు. పోలీస్ కాల్పులకు దారితీయడానికి గల కారణాలు కేవలం తెలుగుదేశం-కాంగ్రెస్ వర్గాల మధ్య తలెత్తిన వివాదాలుగా విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇరువర్గాలకు చెందిన వారు వడ్డెర కులస్తులుకాగా, గత రెండు నెలలుగా ఈ గ్రామంలో వివాదాలు తలెత్తడం ఒకరిపై ఒకరు దాడిచేసుకోవడం జరుగుతూనే వుంది

పోలీసు అధికారులు గత నెలరోజులుగా ఎలాంటి ఘర్షణలు జరగకుండా అక్కడ పోలీస్ బృందాలను ఏర్పాటు చేసివున్నారు. ఆ గ్రామంలో ఒక చేపల చెరువు వేలంపాటల విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం తీవ్ర స్థాయికి చేరింది. ఈ గ్రామ సర్పంచ్ శ్రీ వల్లా వెంకయ్య కాంగ్రెస్‌లో ఒక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, మరో వర్గానికి శ్రీ వల్లా చెంచురామయ్య తెలుగుదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ చేపల వేలంపాటలు బినామీల పేరుతో తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ చెంచురామయ్య అనుభవిస్తుండగా, ఈ ఏడాది జరగాల్సిన చేపల వేలంపాట తిరిగి చెంచురామయ్యకు పోనీయకుండా తాము కైవశం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టుదల వహించింది.

ఈ నేపథ్యంలో గత రెండు నెలలుగా ఆ గ్రామంలో ఘర్షణలు జరుగుతూనే వున్నాయి.

పోలీసుల కథనం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఆదివారం పొలాలలోకి పంట కుప్పల నూర్పిడికి పోగా, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు దాడి చేయటంతో కాంగ్రెస్ వారంతా గ్రామంలోకి పారిపోయి, అక్కడవున్న పోలీస్ బృందానికి చెప్పారు. ఈ వార్త తెలుసుకొని సి. ఐ. శ్రీ అంబేరావు, వెంకటాచలం ఎస్. ఐ. శ్రీ డేవిడ్ అదనపు పోలీస్ బలగాన్ని తీసుకొని ఆ గ్రామం వెళ్ళి తాము రక్షణగా వుండగలమని హామీ యిచ్చి కాంగ్రెస్ వారిని పొలాలకు తీసుకొనివెళ్ళారు. పొలాల్లో పొంచివున్న కాంగ్రెస్ ప్రత్యర్థి వర్గమైన తెలుగుదేశం వారు తిరిగి దాడి చేశారు. పోలీసులని చూసి దాడిచేస్తున్న వారంతా పరారు కావడానికి ప్రయత్నించగా, వారిని పట్టుకోడానికి పోలీసులు వెంబడించగా, పోలీసు వారిపైకూడా గుంపు తిరుగుబాటుచేసి ఒక కానిస్టేబుల్ శ్రీ కె. మధుసూధనరావు కాలును గొడ్డలితో నరికివేశారు. అతని చేతిలోవున్న రైఫిల్‌ను కూడా వారు తీసుకొని వెళ్ళారు.

జరుగుతున్న గందరగోళ పరిస్థితి చూసి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డేవిడ్ తన రివాల్వర్ తీసి గాలిలోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ వారు లెక్కచేయక పోలీసులపై తిరగబడి సి. ఐ. శ్రీ అంభేరావు మరో ముగ్గురు పోలీసులు గాయపడటంతో తప్పనిసరి పరిస్థితిలో సి. ఐ. శ్రీ అంబేరావు కాల్పులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు వున్న పోలీసులు జరిపిన కాల్పుల్లో చల్లా దయాకర్ (32), చల్లా రాజయ్య (30), చల్లా చెంచయ్య (34) అక్కడికక్కడే మృతిచెందారు.

ఆ గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు పోలీస్ ఉన్నతాధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

మామిడి బుట్టల దొంగల అరెస్ట్

విస్సన్నపేట, మే 8(నవవార్త): మామిడికాయల బుట్టలు దొంగిలించాడన్న నేరారోపణపై చాట్రాయి మండలం కృష్ణరావుపాలెం గ్రామానికి చెందిన గోళ్లమూడి వీరయ్యను, మరో వ్యక్తిని విస్సన్నపేట యస్.ఐ. శ్రీ డి.వి. నాగేశ్వరరావు అరెస్టు చేసారు. మార్చి 23న 500 మామిడికాయల బుట్టలు దొంగిలించినాడనే ఫిర్యాదు చేయగా బుట్టలను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టుచేసి తిరువూరు కోర్టుకు పంపారు.

బదిలీలు ఎస్.సి. ఎస్.టి.ల వారికేనా?

బందరు, మే 8 : (నవవార్త): పౌరాణిక గాథల్లో విశ్వామిత్రుడు త్రిశంకు స్వర్గం సృష్టించినట్లు వున్నది. ఈ విషయంలో తాము ఏమీ తీసిపోమని, అంతటిశక్తి సామర్థ్యాలు తమకూ వున్నాయని యిక్కడి జీవితబీమా సంస్థ డివిజనల్ కార్యాలయం అధికారులు నిరూపించుకుంటున్నట్లు తెలిసింది.

ఆ కార్యాలయం పరిధిలో గురజాల బ్రాంచికి కొత్తగా రిక్రూట్ అయిన వారిని, ప్రమోషను వచ్చిన వారిని బదిలీ చేస్తున్నట్లు, యిలా బదిలీ అయిన వారంతా ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారని, షెడ్యూల్డు కులాలు, తెగలకు మాత్రమే ఈ బ్రాంచి పరిమితమా? అన్నట్లుగా వుందని, ఆదివారం యిక్కడి లయన్సు గోల్డెన్ జూబ్లిహోటలులో జరిగిన బందరు డివిజన్ ఎల్.ఐ.సిలోని ఎస్.సి.,ఎస్‌టి.నియోబుద్దిస్టు ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రథమ మహాసభలో వక్తలు అన్నారు. యితర కులాల వారిని మాత్రం వివిధ సమీప ప్రాంతాలకు బదిలీలు చేస్తున్నట్లు కూడా వారు ఆరోపించారు.

తుపాను భయం-జనం తరలింపు

తెనాలి, మే 8 (నవవార్త) : తెనాలి రెవిన్యూ డివిజన్‌లో తుపానుకు గురయ్యే లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు తెనాలి సబ్‌కలెక్టరు శ్రీ రాజీవ్ ఆర్. మిశ్రా తెలిపారు. నిజాంపట్నం మండలంలోని పనుమర్తి వారిపాలెం, గోకర్ణమఠం, పల్లెపాలెం చింతరేవు, పాతూరు, కోళ్లపాలెం గ్రామాల నుండి 650 మందిని, రేపల్లె మండలంలో మోళ్లగుంట, లంకెవాని దిబ్బ గంగడిపాలెం, రాజుకాల్వగ్రామాలనుండి 550మందిని, కర్లపాలెం మండలంలో గోపవరం శివారు చినపులుగువారిపాలెం, పెదపులుగువారిపాలెం, కట్టవాడ హరిజన కాలని, గ్రామాలనుండి 330 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు. కాగా బాపట్ల మండలంలోని సముద్రతీర ప్రాంతంలోగల గ్రామాలనుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఇప్పటికే తరలించినట్లు, అలాగే పిట్టలవానిపాలెం మండలంలో అల్లూరు, అలాలపురం గ్రామాలు ఇతరలోతట్టు ప్రాంతాలనుండి, కూడా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆయన వివరించారు.

సహాయ శిబిరాలను వెంటనే ప్రారంభించి తరలించిన ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేపట్టవలసిందిగా, మండల రెవిన్యూ అధికారులకు సబ్‌కలెక్టరు శ్రీ మిశ్రా ఆదేశాలు జారీచేశారు.

ఇదిలావుండగా ఆదివారం రాత్రి నుండి తుపాన్ సూచనలకునాందిగా పట్టణంలోను పరిసరప్రాంతాలలోను చిరుజల్లులతో వర్షం ప్రారంభమైంది. సోమవారం ఉదయం కూడా ఒక మాదిరి వర్షం కురిసి పల్లపు ప్రాంతంలోని రోడ్లు జలమయమయ్యాయి. వేసవి మండుటెండలకు గత వారం రోజులుగా తాపంతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు ఈ చిరుజల్లులకు ఆనందించారు. సాయంకాలం వరకు ముసురు పట్టి చిరుగాలులలో ప్రజలు సేదతీరారు.

రోడ్ ప్రమాదంలో బాలుడికి గాయాలు

విజయవాడ, మే 8 :(నవవార్త) : నగర శివార్లలోని పోరంకి శ్రీనివాసమహల్ దగ్గర జరిగిన రోడ్ ప్రమాదంలో ఒక బాలుడికి తీవ్రంగా గాయాలు తగిలి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. సోమవారం మధ్యాహ్నం శ్రీ మహమ్మద్ గౌస్ (12) అనే బాలుడు రోడ్ దాటుతుండగా వేగంగా వస్తున్న లారీ ఢీకొనింది. తీవ్ర గాయాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు.

మేయర్‌పై దళితుల పోరాటం

విజయవాడ, మే 8 : (నవవార్త) : డా. అంబేద్కర్ విగ్రహాన్ని కళాక్షేత్రం ఎదురుగా ప్రతిష్ఠించడానికి నగర్ మేయర్ డా. జంధ్యాల శంకర్ అనుమతి నిరాకరించడం జాతీయ నాయకులు అంబేద్కర్‌ను అవమానపరచడం, దళితుల హృదయాలను గాయపరచడమేనని అంబేద్కర్ విజ్ఞాన సమితి చీఫ్ ఆర్గనైజర్ శ్రీ వి. వామనదాసు, అధ్యక్షులు శ్రీ పి.బి. సుందరావులు ఒక ప్రకటనలో విమర్శించారు. అజిత్‌సింగ్ నగర్‌లో క్రైస్తవ దేవాలయానికి సంబంధించిన 1600 గజాలలో 480 గజాలు చర్చికి వుంచి మిగిలినది రద్దు చేయుడానికిగాను కౌన్సిల్ తీర్మానం తిరగదోడి కమిటీ వేయడం మేయర్ కుటిల తత్వానికి నిదర్శనమని వారు విమర్శించారు. అంబేద్కర్ విగ్రహాన్ని కోరిన స్థలంలో ప్రతిష్ఠించుకోడానికి, సింగ్‌నగర్ క్రైస్తవ దేవాలయాన్ని రక్షించుకోవడం కోసం విజయవాడ దళితులు క్రైస్తవులు సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

లారీ కారు ఢీ

సోమవారం మధ్యాహ్నం గన్నవరంలో మారుతికారు, లారీ ఢీకొనడంతో కారులోవున్న ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలు తగిలాయి. సునీల్ జాడ్ (34), వడలి విశ్వేశ్వరరావు (38) అనే వ్యక్తులు కారులో వెళ్తుండగా లారీ ఢీకొనింది. గాయపడిన ఇరువురిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

చలనచిత్ర వాణిజ్య మండలి

విజయవాడ, మే 8 : ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడుగా శ్రీ టి. చిట్టెయ్య, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ టి.జి. కృష్ణమూర్తి, కె. నరసయ్య, కార్యదర్శులుగా సి.వి.వి. ఆర్. ప్రసాద్, ఆర్.వి. భూపాల్‌ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఎన్.ఆర్. రావు, బి. సంజీవరావు, వి. వెంకటరావు. కోశాధికారిగా ఇ. జవీరారావు ఎన్నికయ్యారు.

పంపిణీదారుల విభాగం మండలి అధ్యక్షుడుగా శ్రీ వి. దొరస్వామి, ప్రదర్శకుల విభాగం మండలి అధ్యక్షులుగా శ్రీ కె. రామసుబ్బారెడ్డి ఎన్నికయ్యారు.

గుంటూరు పట్టణానికి మంచినీటి సమస్య పరిష్కారంకు అవిశ్రాంత పోరు సాగించి కృతకృత్యులై అకాలమరణం చెందిన మున్సిపల్ చైర్మన్ డా. పినపాటి ప్రభుదాస్ M.Sc., Ph.D. 1990, ఏప్రిల్ 21వ తేదీన దైవ సన్నిధికి అరుదెంచారు. వారి జ్ఞాపకార్థము గుంటూరు, సెంట్ మాథ్యూస్ వెస్ట్ పారిష్ చర్చిలో 9మే 1990 బుధవారం వు. 9గం.కు జరిగే ప్రార్థనలో పాల్గొనుటకు మీకు ఆహ్వానము.

డా. ప్రభుదాస్ తెనాలి తాలూకాలో జన్మించి ప్రాథమిక విద్య, హైస్కూలు విద్య తెనాలిలోనే పూర్తి చేసి, గుంటూరు ఎ.సి. కళాశాలలో B.Sc., అలహాబాద్ యూనివర్సిటీ నుండి భూక్షార రసాయన శాస్త్రములో M.Sc. డిగ్రీ పొందుటయేగాక అత్యల్ప కాలంలో భౌతిక రసాయనశాస్త్రమునందు అమెరికాలోని టెంపుల్ యూనివర్సిటీ నుండి Ph.D. సాధించారు.

హైస్కూలు విద్య పూర్తిగాక మునుపే 1942 స్వాతంత్ర్య సమరం వైపు ఆసక్తి చూపి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే సింహగర్జనలతో త్రివర్ణ పతకం చేబూనారు.

314039 49 79 84 92 229 30 35 40 45 46 50 57 61 67 83 86 96 300 05 07 08 11 12 13 14 16 24 31 44 58 69 74 76 85 86 408 12 20 35 573 601 49 68 70 71 74 79 81 84 86 87 94 97 703 35 44 48 54 55 58 95 828 49 78 82

315014 97 128 37 61 290 97 306 16 18 21 31 34 37 81 82 84 403 04 06 19 22 24 47 48 55 60 63 67 77 80 81 82 83 93 96 99 501 04 09 31 32 33 34 43 46 81 82 87 96 97 603 04 07 19 28 30 32 765 77 852 54 56

316011 27 30 49 57 58 68 76 85 86 93 95 100 02 32 36 37 38

316142 44 45 48 66 76 79 91 94 98 213 34 39 74 75 81 422 30 41 48 68 93 500 01 14 18 29 32 40 48 71 89 648 50 52 56 57 792 96 97 836 63 67 79 92 93 905 10 16 24 26 28 42 57 63 76

317048 50 56 81 101 04 08 38 261 68 80 82 85 87 96 97 98 305 12 35 50 52 53 54 55 56 58 360 65 67 73 83 93 95 404 05 08 540 45 49 53 69 70 73 83 84 85 86 89 91 94 619 43 45 46 55 56 702 06 16 29 38 40 41 44 47 48 52 78 92 94 97 803 07 09 10 14 26 28 39 44 51 52 82 85 89 90 987 95 98

318001 14 152 67 68 70 81 82 83 89 90 201 04 16 19 22 50 56 88 89 306 07 21 24 25 55 62 73 90 91 92 534 36 43 56 65 70 73 78 84 85 614 15 16 22 23 25 29 30 32 44 45 46 85 90 91 95 97 99 701 12 16 21 22 31 37 39 40 42 44 46 50 56 65 66 91 94 95 96 98 801 03 08 17 22 35 41 46 62 64 67

319008 20 4 70 73 85 86 91 94 96 130 35 46 301 07 55 67 73 74 91 92 425 38 44 46 75 92 533 76 88 614 16 17 33 34 40 44 52 53 56 60 97 702 05 40 878 913 20 46 87

320017 26 35 78 92 94 131 34 36 296 300 15 20 23 30 37 41 43 52 55 59 62 68 72 75 80 82 96 425 76 80 83 708 23 24 25 44 78 83 88 99 847 51 983 85

321010 21 40 46 63 65 70 11 23 28 37 43 91 266 67 71 74 95

321344 46 52 53 55 57 483 97 507 09 26 27 31 32 44 59 65 69 84 89 91 604 05 07 09 13 17 23 24 30 49 52 66 706 10 20 29 46 56 60 78 808 09 14 22 53 56 63 73 77 923 35.

322094 98 110 12 13 14 25 43 54 58 205 10 11 14 21 27 48 49 54 59 60 69 79 82 84 87 88 90 93 94 303 21 23 34 41 55 67 91 98 501 02 03 12 15 16 21 22 46 52 54 58 69 80 84 90 92 601 51 56 57 58 60 63 67 72 76 756 903 06 11 14 15 16 18 19 22 32 33 42 43 44 47 49 54 65 77 87.

323007 15 43 85 107 09 232 35 43 50 56 74 80 82 304 18 50 63 64 67 69 73 95 523 24 32 38 39 55 65 67 68 70 76 78 85 87 89 90 97 613 40 43 44 49 63 65 74 85 813 14 48 59 94 905.

324042 55 60 67 70 74 78 79 80 81 84 87 90 91 92 96 114 41 42 45 47 49 52 57 65 66 82 215 28 34 36 38 75 403 07 23 25 27 36 51 53 55 56 57 62 63 73 74 500 15 16 24 25 31 37 70 73 74 75 77 87 91 96 99 751 49 53 63 67 75 81 83 88 93 802 07 09 20 24 32 61 63 77 79 81 82 87 88 89 90 93 94 95 97 902 03.

325033 40 44 46 55 57 70 73 76 77 78 81 84 85 86 87 88 90 93 95 96 99 141 42 67 73 79 80 82 83 90 96 223 26 28 30 33 35 41 45 51 55 57 61 62 63 310 22 23 26 27 560 83 87 92 602 27 28 32 38 40 68 75 77 79 85.

325692 95 97 701 02 05 58 60 63 71 72 74 81 83 832 61 62 64 65 66 70 73 74 77 78 82

326014 18 22 34 45 53 54 55 57 60 61 63 115 30 34 49 56 290 92 96 302 03 15 18 23 44 66 72 510 14 24 36 56 57 62 71 80 85 95 720 24 27 35 40 50 51 56 57 60 72 73 76 80 81 82 87 88 89 90 92 99 803 05 06 07 08 09 13 17 42 46 50 51 53 57 63 64 914

327153 69 92 97 98 200 04 05 07 10 11 12 14 35 39 48 49 50 53 57 64 68 72 76 82 90 94 303 10 40 44 55 60 70 82 436 43 47 51 83 85 86 88 93 95 96 98 618 23 41 50 53 54 63 64 65 68 69 73 710 12 13 14 16 22 23 28 31 41 870 83 86 906 13 54 60 69 78 82 86 88 93

328024 28 31 33 36 45 54 56 57 74 76 78 79 80 83 100 08 230 34 35 38 39 40 43 44 45 49 53 61 65 71 331 45

965013 23 31

966058

967206 434 36 38 41 44 45 54 55 58 59 68 98 506 18 23 31 804 901 02

968002 22 28 40 430 566 69 71 73 674 78 85 749 50 965

969148 49 60 61 72 89 90 210 21 50 51 69 385 412 590 91 613 34 38 45 715

970089 94 97 151 473 75 677 84 726

971161 62 63 65 70 73 74 76 86 88 89 90 214 20 22 23 24 386 456 66 81 88 503 10 625 29 716 19 25 37 73 805 14 22 30 40 50 51 61 98 99 901 04 05 10 14 16 18 23 29 30 35 40 45 52 62 71 78 79

972176 279 80 960

974312 14 932 33 39 42 47

975070 194 314 81 84 546 49 731 33

976350 506 13 14 861

977053 64 491 92 509 30 46 47 708 12 19 29 36 55 59 62 840 98 909 11 14 19 22 35

978002 16 23 29 42 58 68 338 62 77 80 82 85 440 56 76 82 85 506 44 612 14 16 47 706 42 53 60 64 68 72 75 76 85 99 800 01 02 07 08 12 13 19

979279 598 600 772

980030 278 478 557

981084 132 248 59 300 51 56 74 551 58 64 65 70 79 605 26 28 29 30 34 37 39 44 45 47 49 52 53 56 57 59 61 62 64 66 68 73 99 716 879 81 95 900 01 03 29 30 32 34 35 38 41 52 87 96

982002 23 26 82 83 89 96 100 18 19 27 31 61 75 81 98 202 98 310 13 17 422 55 71 502 11 13 671

983220 358 70 471 91 92 526 27 34 51 762 75 82 89 91 94 95 806 10 11 15 17 19 22 23 24 32 35 36 49 51 63 66 80 81 98 904 10

984112 394 440 47 62 716 76

తన భూమి తనకు ఇప్పించాలని విజ్ఞప్తి

ఆదోని, మే 8

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం గాలిపెంట గ్రామంలో తాను 15 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న పోరంబోకు భూమిని తనకు ఇప్పించాలని గ్రామస్థురాలు హరిజన హనుమక్క కర్నూలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది.

ఆమె పోరంబోకు భూమిని 15 సంవత్సరాలుగా సాగుచేసుకుంటూ 2 సంవత్సరాల క్రిందట బ్రతుకుతెరువుకోసం గ్రామం వదలి వేరే గ్రామంలో ఉండి తిరిగి వచ్చినట్లు, తను గతంలో సాగు చేసుకున్న భూమిని బోయతలరి కిష్టప్ప స్వాధీనం చేసుకొని సాగుచేసుకుంటున్నాడని, ఆ భూమికి పట్టా ఇప్పిస్తానని తనవద్ద రెండు వేలరూపాయలు తీసుకుని పట్టా ఇప్పించలేదని, అతనికి పది ఎకరాల పట్టాభూమి ఉందని, తను ఏ ఆధారంలేనిదాన్నని ఆమె విజ్ఞాపన పత్రంలో తెలుపుతూ తనకు ఆ పోరంబోకుభూమి ఇప్పించాలని కోరింది.

అడివెంలలోనీటి కొరత

తుంగతుర్తి, మే 8

తుంగతుర్తి నియోజకవర్గంలోని అడివెంల గ్రామంలో తీవ్రమైన నీటికొరత వుంది. మూడువేల జనాభావున్న గ్రామానికి మూడుబోర్లు మాత్రమే వున్నాయి. వీటిలో రెండు చెడిపోయి ఒకటే మాత్రమే పని చేస్తోంది. నీటికోసం స్త్రీలు సాయంత్రంవరకు పడిగాపులు పడాల్సివస్తోంది.

గ్రామప్రజలు చెడిపోయిన రెండుబోర్లను బాగుచేసి అదనంగా రెండుబోర్లు వేయవలసినదిగా కోరారు. అలాగే ఈ వూరి పాఠశాలకు టీవీ సౌకర్యం ఏర్పాటు చేశారు. కానీ అసలు పాఠశాలకే విద్యుత్ లేదు. పాఠశాలకు విద్యుత్‌ను కూడా వేయవలసినదిగా ప్రభుత్వానికి అడివెంల గ్రామప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

(2వ పేజీ తరువాయి)

809 810 812 837 852 856 864 892 896 899 909 940 943 961

962022 028 029 033 104 110 116 125 139 152 160 163 230 284 289 345 362 363 365 366 374 388 413 414 420 433 434 435 436 437 442 443 448 460 464 487 489 491 492 495 499 504 505 510 515 520 524 530 535 600 604 605 611 613 614 616 619 622 624 625 626 627 628 631 632 635 643 644 645 646 647 648 650 652 654 655 656 662 664 670 672 674 687 705 708 717 718 720 721 723 770 771 772 779 780 781 784 785 786 789 790 793 794 796 799 800 802 803 804 807 808 810 812 817 819 835 836 837 838 839 840 841 843 844 845 846

962848 850 851 853 855 856 859 860 861 862 863 866 869 870 871 892 900 901 902 903 907 908 909 914 917 920 921 940 941 960 962 963 964 965 967 968 969 970 972 974 975 976 978 979 981 982

953000 001 022 023 024 025 026 040 041 043 045 046 050 051 110 111 112 114 115 116 118 119 121 122 124 125 126 127 129 132 133 134 136 137 138 139 140 141 142 143 144 145 162 166 167 168 169 170 172 173 175 191 192 193 195 196 197 198 199 200 202 205 206 207 209 210 211 213 230 231 232 234 235 236 239 240 241 242 243 244 246 247 248 249 250 251 252 253 254 255 256 257 258 259 261 264 265 266 267 268 269 270 272 275 281 282 283 285 286 287 288 290 291 295 297 298 301 302 303 305 308 311 315 316 580 583 585 587 590 591 593 595 596 597 598 599 600 601 602 603 604 606 607 608 611 612 616 617 620 622 624 625 626 627 640 642 643 644 646 647 649 652 653 661 682 683 694 697 722 723 725 726 727 729 730 731 732 733 734 735 737 741 742 745 749 752 755 773 774 776 781 782 784 787 789 791 792 795 800 801 803 808 809 811 812 813 815 819 820 825 829 833 834 836 838 839 840 842 844 845 846 847 849 851 859 864 880 902 903 904 905 906 907 910 911 915 918 919 920 922 926 927 962 966 967 997

964762 093 097 101 120 123 124 128 129 131 134 135 136 141 144 146 148 151 155 262 282 303 304 310 315 316 321 323 324 325 344 348 357 359 366 367 370 377 400 403 410 412 413 440 441 443 449 453 460 492 504 505 554 607 609 614 616 617 620 621 625 627

MAL. PR.CT

247574

24[illegible]13

249133 133

2511[illegible]9 153

252611 936

253651 934

254425

2554[illegible]7 461

256421

257313 345

25[illegible]653 658

262921

272[illegible]52

273543

276452 457 473 477

2822[illegible]0

941579 631 634 740 764 735 832 311 848 876 964

942033 034 041 046 174 221 275 238

943249 808 350

944069 078 092 157 402 406 407 466 565 997

945252

946107 306 338 665 666 671 774 781 845 898

947280 301

948252 267 268 273 283 343 356 365 381 390 395 401 481 494 502 503 506 511 514 516 517 607 611 612 762 783

949895

950112 183 302 304 306 339 417

951012 285 328 408 662 868

953098 933 952

954470 491 554

957787 795 838

961711

962346 382 514

966074

స్కూటరిస్టులపై దొంగలదాడి, ఇద్దరికి గాయాలు

నిర్మల్, మే 8

ఆదిలాబాదు జిల్లా నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లీ సమీపాన స్కూటర్‌ను మంగళవారం రాత్రి దుండగులు ఆపి వారిపై రాళ్ళతో దాడిచేయడంతో వారికి బలమైన గాయాలయ్యాయి.

నిర్మల్ పట్టణం బ్రహ్మపురికి చెందిన శ్రీ కె.కాశీనాథ్ ధర్మపురి నుండి నిర్మల్‌కు వస్తుండగా రత్నాపూర్ కాండ్లీ సమీపాన స్కూటర్‌ను ఆపి రాళ్ళతో దాడి చేయడంతో కాశీనాథ్ తలకు, వెనుకకూర్చొని ఉన్న మరోవ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. శ్రీ కాశీనాథ్‌వద్దగల పద్దెనిమిది వందల రూపాయలు, చేతిగడియారము తీసుకొని దోపిడీదారులు పారిపోయారు. స్కూటర్ వెనుక కూర్చొని ఉన్న వ్యక్తి రత్నాపూర్ కాండ్లీ వరకు పరుగెత్తుకొని వచ్చాడని నిర్మల్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నర్సారెడ్డి తెలిపారు.

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఒరుల్లేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగుదా
నొరులకునవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

మొండిరోగం-మోసకారి వైద్యం

సమాజం అట్టడుగుపొరల్లోపడి పడరాని ఇడుములు పడుతున్న హరిజన, గిరిజన బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక సదుపాయాలను వారికి సవ్యంగా అందేటట్టు చూడడానికి మన ప్రభుత్వాలు, మన న్యాయవ్యవస్థ ఎంతో శ్రద్ధగా, నిబద్ధశక్తులుగా పనిచేస్తున్నాయి. కొన్ని వందల సంవత్సరాలుగా తీవ్రమైన సాంఘిక న్యూనతకు గురి అవుతూవచ్చిన ఈ దురదృష్ట సోదరులకు, ఈ వేదనామయ జీవులకు చేలందించి ముందుకు తీసుకుపోయే ఘనతరమైన సామాజిక బాధ్యతను నెరవేర్చడానికి సాగుతున్న కృషి జాతికి గర్వకారణమైనదే. ఉపాధికోసం, ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ స్థిరపడే షెడ్యూల్డు కులాల, తెగల ప్రజలకు స్వరాష్ట్రంలో వర్తించే రిజర్వేషన్లు, తదితర సదుపాయాలు యథాతథంగా వర్తింపచేయడం సాధ్యంకాదని సుప్రీంకోర్టు సోమవారంనాడు ఇచ్చిన తీర్పుకూడా ఈ వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేటట్టు చూసే కృషిలో భాగమే. గౌరవన్యాయమూర్తులు విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలించి ఈ తీర్పు ఇచ్చారని రూఢీ అవుతున్నది. ఇతర రాష్ట్రాలనుండి వచ్చే షెడ్యూల్డు జాతుల వారికి స్వరాష్ట్రంలో కల్పించబడి ఉన్న ప్రత్యేక సదుపాయాలు ఆ రాష్ట్రంలో లేనిపక్షంలో అట్టివారికి అటువంటి సదుపాయాలు కల్పించడంవల్ల స్థానికంగా ఉన్న షెడ్యూల్డు జాతుల ప్రజలకు అన్యాయం చేసినట్టు అవుతుందని అందుచేత ఈ తరగతికి చెందిన వారి హక్కుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని చేయవలసి ఉంటుందని సుప్రీంకోర్టు సూచించింది. వలస వచ్చేవారి హక్కులను రక్షించబోయేటప్పుడు స్థానికంగా ఉన్న షెడ్యూల్డు జాతులవారి హక్కులకు విఘాతం కలగకుండా చూడవలసి ఉందనికూడా సుప్రీంకోర్టు హెచ్చరించింది.

హరిజన, గిరిజనులకు దేశమంతటా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, ఆయా రాష్ట్రాలలో వారి జనాభానుబట్టి, స్థితిగతులనుబట్టి కొన్ని కులాలవారికి కొన్ని రాష్ట్రాలలో షెడ్యూల్డు జాతులుగా గుర్తింపు లభించింది. మరికొన్ని రాష్ట్రాలలో లభించలేదు. అటువంటి కులాలవారు షెడ్యూల్డు జాతులుగా గుర్తింపు పొందిఉన్న రాష్ట్రంనుంచి అట్టి గుర్తింపులేని రాష్ట్రానికి వలస వెళ్ళినప్పుడు వారికి ఆ రాష్ట్రంలో ప్రత్యేక సదుపాయాలు లభించబోవని సుప్రీం కోర్టు తీర్పువల్ల రూఢీ అవుతున్నది. మన తెనాలికి చెందిన ఒక వ్యక్తి ఉద్యోగ రీత్యా బొంబాయిలో స్థిరపడ్డాడు. ఆయన కులం ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డు తెగల జాబితాలో చేరిఉందట. అందుచేత షెడ్యూల్డు తెగలకు వర్తించే రిజర్వేషన్ పై తనకు మెడికల్ సీటు ఇవ్వవలసిందని ఆయన కుమారుడు బొంబాయిలోని మూడు వైద్య కళాశాలలకు దరఖాస్తు పెట్టుకొన్నాడు అయితే ఈయన కులాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు తెగగా గుర్తించలేదు. అందుచేత ఈ అభ్యర్థికి అక్కడ మెడికల్ సీటు లభించలేదు ఇతడికంటె తక్కువ మార్కులు వచ్చిన స్థానిక షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు సీట్లు వచ్చాయి. అందుచేత ఈ అభ్యర్థి కోర్టుకు వెళ్ళాడు. ఈ అభ్యర్థి కులం, దాని హోదా అందులోని నిజానిజాల ప్రసక్తి ఇక్కడ అనవసరం. రాష్ట్రాల చట్టాల మధ్య, అవి ఇచ్చే గుర్తింపుల మధ్య తేడా ఉన్నప్పుడు ఎదురయ్యే ఇటువంటి క్లిష్ట సమస్యలకు పరిష్కారం వెతకవలసిందని పాలకులకు సుప్రీంకోర్టు చేసిన సూచన ఒక్కటే ఇక్కడ గమనించదగినది. స్థానిక షెడ్యూల్డు జాతులవారి ప్రయోజనాలను పరిహరిస్తూ స్థానికేతర షెడ్యూల్డు జాతుల వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడం సబబుకాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయం దృష్ట్యా ఎంతో ఉత్కృష్టమైనది.

రిజర్వేషన్లకు సంబంధించి వివాదాలు తల ఎత్తడం వాటికి కోర్టులు పరిష్కారం కనుగొనడం అర్హులకు న్యాయం కలిగేటట్టు చూడడం తరచూ జరుగుతున్నది. అటువంటి మరొక కేసే ఇది. సుప్రీంకోర్టు సూచించినట్టు చేయాలంటే ఈ కోవకు చెందిన స్థానికేతర షెడ్యూల్డు జాతుల వారినందరినీ మరో ప్రత్యేక వర్గంగా గుర్తించి అట్టివారికి ప్రతిరాష్ట్రంలోనూ విద్యా, ఉద్యోగాలలో కొన్ని స్థానాలను కేటాయించవలసి ఉంటుంది. అక్కడితో ఈ సమస్య పరిష్కారం అయిపోతుంది. కాని, రిజర్వేషన్ల నిరవధిక అమలువల్ల ఉత్పన్నమైన మౌలిక సమస్యల పరిష్కారానికి తగిన కృషి ఇంకా ఆరంభం కావలసివుంది. హరిజన, గిరిజన తదితర బడుగువర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగరంగాలలో రిజర్వేషన్ల కల్పనవల్ల ఆయా కులాలలో అక్షరాస్యతతోబాటు ఉన్నత పదవులను అధిరోహించినవారి సంఖ్యకూడా పెరిగింది. అయితే ఎల్లకాలం కొన్ని కుటుంబాల పిల్లలే ఈ సౌకర్యాన్ని పొంది అగ్రశ్రేణిని అందుకోగలుగుతున్నారు. కాని, మారుమూల పల్లెల్లో పశువుల కాపరులుగా, వెట్టి పాలేరులుగా బతుకుతూ ఇప్పటికీ అస్పృశ్యులుగా చూడబడుతున్న పీడిత హరిజన కోటికి ఈ రిజర్వేషన్ల వాసనే అంటలేదు. వారి బతుకులు ఎప్పటి మాదిరిగానే అంధకార బంధురమై ఉన్నాయి. నిన్నగాక మొన్న విశాఖపట్నం జిల్లాలో ఒక హరిజన మహిళను మోతుబరి కులాల వారు వేధించి బాధించిన తీరు మానవత్వానికి మరో మాయని మచ్చగా మిగిలిపోతుంది. మన సమాజ సభ్యతా సంస్కారాలను బోనులో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. మన పవిత్ర భారతీయతను వేనోళ్ళ వెక్కిరిస్తుంది. మారుమూల గ్రామాలలో విషం గక్కుతున్న అస్పృశ్యతను అద్దంపట్టి చూపుతున్నది. బడులలో హరిజన బాలలను వేరుగా కూచోబెట్టడం హోటళ్లలో వేరు పాత్రలలో కాఫీ, టీ పొయ్యడం ఇత్యాది అమానుష ధోరణులు మన గ్రామాలలో ఇంకా బుసలుకొడుతున్నాయని, మానవత్వాన్ని కాటువేస్తున్నాయని బోధపడుతుంది.

ఆ ఊరిలో గతంలో నమోదైన ఒక అస్పృశ్యత కేసుకు సంబంధించి ఒకానొక మోతుబరి కులానికి చెందిన మహిళ ఒక హరిజన మహిళను పేరుతో తిట్టి దారితప్పుకోమందట. అలాగే హరిజన మహిళభర్తను కూడా కులం పేరు పెట్టి తిట్టారట. అందుకు అభ్యంతరం చెప్పిన ఆ హరిజన స్త్రీ వక్షస్థలాన్ని కోసి శరీరమంతా గాయాలుచేసి అత్యంత రాక్షసంగా, కర్కోటకంగా హింసించి ఆనందించారట. నలభైఏళ్లకు పైగా మన పాలకులు అమలుచేస్తున్న రిజర్వేషన్లు మారుమూల గ్రామాలలో ఇటువంటి అనేకానేక దురాగతాలకు గురిఅవుతూ క్షణమొక చావు చస్తూ బతుకుతున్న బాధిత హరిజనులకు ఏమీ మేలు చేస్తున్నట్లు? నిజంగా వివక్షను, వేదనను అనుభవిస్తున్న హరిజనులకు ఏమి మేలు చేయని ఈ రిజర్వేషన్లు ఇంకొకవైపు 'అగ్ర' వర్ణాలకు చెందిన నిరుద్యోగ యువతరంలో హరిజనుల పట్ల కసిని, ద్వేషాన్ని రగిలించి సామాజిక అశాంతిని ప్రజ్వరిల్లజేస్తున్నాయి. వాస్తవంలో హరిజన సమస్య అప్పటికీ ఇప్పటికీ అలాగే ఉన్నది. మాలపల్లెలు మాలపల్లెలుగా మిగిలిపోయాయి. అంటరానితనం అమానుషత్వంలో కొత్త ప్రక్రియలు వెతుక్కుంటున్నది.

రిజర్వేషన్ల చట్టాలను బట్టి విద్యావంతులైన హరిజనులకు ఇతర బలహీనవర్గాలకు ప్రత్యేక సదుపాయాలు దక్కేటట్టు న్యాయస్థానాలు చూడగలుగుతున్నాయి. కాని, అక్షరాలు నేర్చుకొనే స్తోమతలేక మట్టిలో మట్టిగా, గోధూళిరేణువులుగా బతుకుతున్న అట్టడుగు హరిజనుల సాంఘికార్థిక అభ్యున్నతికి, వారి సామాజిక హోదాను పెంచడానికి, పదిమందితో సమానమైన గుర్తింపు గౌరవం వారికి లభించేటట్టు చేయటానికి తగిన కృషి మారుమూల పల్లెల స్థాయిలో జరగనంతవరకూ మనం ఎన్ని 'అయోధ్య కాండ'లను ఎంత వీరోచితంగా నిర్వహించినా ఏమి ఫలం!

అరబ్ దేశాల ఐక్యత

ఇటీవల అరబ్ దేశాల్లో 'సంఘటితం' కావాలన్న తపన ఎక్కువౌతోంది. చమురు తప్ప మరే మరీ ముఖ్యమైన ఉత్పాదన లేని ఈ అరబ్ దేశాలు తమలో తాము తరచు కలహించుకోవటం తమ వినాశనానికే దారి తీస్తోందన్న విషయాన్ని ఆలస్యంగానైనా గ్రహించాయి. ఆ మధ్య లిబియా, అల్జీరియా, టునీషియా, మొరాకో, మారిటానియా దేశాలు కలిసి "మెఘ్రబ్" పేరిట వో కూటమిని స్థాపించుకున్నాయి. ఈ "మెఘ్రబ్" ఏర్పడ్డ రెండు రోజులకే జోర్డాన్ రాజు హుస్సేన్, ఉత్తర యెమన్ అధినేత అలీ అబ్దుల్లా సాలెహ్, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుసేన్, ఈజిప్ట్ ముబారక్ లు కలిసి "అరబ్ సహకార మండలి"ని నెలకొల్పుకున్నారు. ఇలా కొన్ని కొన్ని అరబ్ దేశాలు కలిసి వొకటిగా పని చేయాలనుకోటానికి క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులు చక్కబెట్టుకోవాలనుకోవటం వొక కారణమయితే, సంఘటితమవుతున్న యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ నుంచి తమను తాము దోపిడీకి గురగాకుండా కాపాడుకోవటం ఇంకో కారణం.

అరబ్ దేశాల్లో గల్ఫ్ కు చెందిన సౌదీ అరేబియా, కువాయిట్, కతార్, బహరెయిన్, యు.ఎ.ఇ, ఓమన్ లు పదేళ్ళక్రితం వొకటై "గల్ఫ్ సహకార మండలి"ని స్థాపించుకున్నాయి. ఇటీవల ఏర్పడ్డ "మెఘ్రబ్" "అరబ్ సహకార మండ"లులను కలిపితే మొత్తం మూడు కూటములు ప్రస్తుతం అరబ్ దేశాల్లో 'పని' చేస్తున్నాయని చెప్పవచ్చు. మొత్తం అరబ్ దేశాల సమైక్యతకు ప్రయత్నిస్తూ వొక కొలిక్కి రాలేక సతమత మవడంకన్నా ఇలా దగ్గరి దగ్గరి దేశాలతో సభ్యత్వం ఏర్పరచుకొని గ్రూపులుగా కలిసి పని చేయటం ఎంతో నయమని అరబ్ దేశాలు గ్రహించినందువల్లే పై మూడు కూటములన్నా ఏర్పడ్డాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాగా ఇంకా ఏ కూటమిలోనూ చేరకుండా విడిగానే వుండిపోయిన అరబ్ దేశాల్లో జిబౌటీ, సూడాన్, సోమాలియా, సిరియా, లెబనాన్, దక్షిణ యెమన్ లు వున్నాయి. ఈ దేశాలు కూడ త్వరలో పై మూడు గ్రూపుల్లో దేనిలోనయినా చేరటం గానీ, లేదా మరో గ్రూపులుగా ఏర్పడటంగానీ జరుగుతుందని వో అంచనా.

1980లోనే ఏర్పడ్డ గల్ఫ్ సహకార మండలిలో సభ్యత్వం వున్న ఆరు దేశాలూ రాచరిక దేశాలే! ఇరాన్ లో ఇస్లామిక్ విప్లవం విజయాన్ని సాధించటంతో ఆ గాలి తమ దేశాలకూ వ్యాపించి ఇరాన్ రాజును పట్టినగతే తమకూ పట్టవచ్చన్న ఆందోళనతో గల్ఫ్ ప్రాంతంలోని ఆరు రాచరిక దేశాలూ కలిసి పరస్పర సహకార మండలిని ఏర్పాటు చేసుకున్నాయి. ఇరాన్ మత విప్లవం ఎల్ల గల్ఫ్ లో రాచరికానికే కాక షాలు, ఎమిర్ లు, ఖలీఫాలు, షేక్ లుగా పిలువబడే ఇతర సంపన్న వర్గాలవారి వునికికి కూడ ప్రమాదం వాటిల్లింది. మొదట్లో కేవలం తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకే ఏర్పడ్డ ఈ గల్ఫ్ సహకార మండలి తర్వాతి కాలంలో తన సహకారోద్యమాన్ని విస్తృతపరచుకుంది. కతార్, బహరెయిన్ ల మధ్య ఏళ్లతరబడి నలుగుతూ వొస్తున్న సరిహద్దు వివాదాలను ఈ మండలి పరిష్కరించింది. ఇరాన్ ఇరాక్ యుద్ధం కూడ ఈ మండలికి కళ్ళు తెరిపించిందనే చెప్పాలి. గల్ఫ్ ప్రాంతాల్లో తాము కొట్లాడుకోవడం అగ్ర రాజ్యాలకు అనుకూలమని అరబ్ దేశాలన్నీ గ్రహించాయి. తమ వద్ద అమ్ముడవకుండా పేరుకపోయివున్న ఆయుధాలన్నిటినీ సంపన్నమైన అరబ్ దేశాలకు అమ్మి సొమ్ము చేసుకోసాగిన అగ్ర రాజ్యాలకు తాము కొత్తగా తయారుచేసిన ఆయుధాలు ప్రత్యక్ష యుద్ధభూమిలో ఎలా పని చేస్తున్నాయో తెలుసుకునే వీలు కలిగింది. గల్ఫ్ లోని అశాంతివల్ల ఇలా ఆయుధాల్ని అమ్ముకుంటూ పైసా ఖర్చు లేకుండా, తమకు జన నష్టం కలగకుండా అధునాతన ఆయుధ ప్రయోగాలకు పరిశోధనా ప్రాంగణంగా తృతీయ ప్రపంచ దేశాలను వినియోగించుకుంటున్న అగ్ర రాజ్యాలు సముద్రమార్గాన వెళ్ళే వోడలకు రక్షణ కల్పించే సాకుతో యుద్ధానికి గురైన దేశాల జల పరిధిలో కూడ ప్రవేశించటం మొదలెట్టాయి. అగ్ర రాజ్యాల ఈ చర్యలన్నిటినీ పసిగట్టే గల్ఫ్ దేశాలు తమ ఐక్యతకు ప్రాధాన్యతనివ్వ నారంభించాయని చెప్పొచ్చు.

ఇక ఆరబ్ సహకార మండలి విషయానికి వస్తే ఇందులో భిన్న దృక్పథాలు గల ప్రభుత్వాలు అధికారంలో వున్నా 'అవసరం' వాటినన్నిటినీ కలిసికట్టుగా వుండేలా చేసిందని చెప్పాలి. మార్క్సిస్ట్ ప్రభుత్వం అధికారంలో వున్న ఇరాక్ ఇరాన్ తో తన ఎనిమిదేళ్ల యుద్ధానికి విసిగి, పర్షియన్ భాష అధికంగా మాట్లాడే ఇరాన్ కు అందులో అత్యధికులైన షియా తెగ వారికి వ్యతిరేకంగా, అరబ్ మాట్లాడే సున్నీ తెగకు చెందిన అరబ్ దేశాల మద్దతు కోరాల్సివచ్చింది. ఇరాక్ తన మార్క్సిస్ట్ పంథాను వదులుకుంటే అవసరమైన సహాయాన్ని చేయగలమని మొదట్లో భీష్మించిన పొరుగు అరబ్ దేశాలు ఇరాన్ మత ఛాందసానికి, మూర్ఖ రాజకీయ విధానాలకు ఆందోళనచెంది ఇరాక్ కు సహాయపడసాగాయి. ఇకపోతే ఇజ్రాయిల్ తో కాంప్ డేవిడ్ ఒప్పందం కుదుర్చుకున్న కారణంగా 'వెలి'వేయబడ్డ ఈజిప్ట్ కూడ అరబ్ సహకారమండలిలో చేరిపోయింది.

మెఘ్రబ్ కూటమిలోని అయిదు దేశాల్లో వొకటైన సిరియా ఎప్పుడు తన విధానాలను మార్చుకుంటుందే తెలియదు, ఎవరూ చెప్పలేరు కూడ. ఆ దేశాధినేత కల్నల్ గడాఫీ పేరు ప్రఖ్యాతులలాటివి మరి. మరో సభ్యత్వ దేశం టునీషియా గత 30ఏళ్ళుగా నియంతృత్వంకింద నలుగుతోంది. ఇక అల్జీరియా సంగతి సరేసరి. వొకే పార్టీ పాలనకింద వున్న ఈ దేశం దౌత్యం నెరపింగంటే సమస్యలు పుట్టలు పుట్టలుగా వచ్చిపడ్తాయని అరబ్ దేశాల్లో బాగా ప్రచారంలో వుంది. ఇలాటి దేశాలలో 'భిన్నత్వంలో ఏకత్వం'లా మెఘ్రబ్ కూటమి ఏర్పడిందంటే అందుకు బలమైన ఆర్థిక కారణాలు వున్నాయి. పశ్చిమ యూరప్ దేశాలన్నీ వొకటై 1992 నుండి 'ఏక విపణి' పథకం కింద ఇతర దేశాల్తో వాణిజ్యం చేయనున్నాయి. ఈ ఏక విపణి పథకం వల్ల పశ్చిమ యూరప్ లోని దేశాలతో ఇప్పుడు విడిగా వాణిజ్యం చేస్తున్న ఇతర దేశాలకు "బేరమాడే" శక్తి పోతోంది. తాము బాగా నష్టపోయే షరతులలోనే అవి పశ్చిమ యూరప్ దేశాలతో వాణిజ్యం చేయాల్సిన పరిస్థితి త్వరలో ఏర్పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకునే తమలో తాము కలహించుకుంటున్న ఈ అయిదు అరబ్ దేశాలూ వొక చూరుకిందకు వచ్చేశాయి.

అయితే రానున్న కాలంలో అరబ్ దేశాలకు అన్నిరంగాల్లోను మరింత సఖ్యత ఏర్పడగలదనే ఆశాభావాన్ని రాజకీయ పరిశీలకులంతా వ్యక్తం చేస్తున్నారు. అగ్రరాజ్యాల దోపిడీని, పశ్చిమ ఐరోపా దేశాల గుత్తాధిపత్యాన్ని ఎదుర్కోవాలంటే అరబ్ దేశాలు ఐక్యతగా వుండటం తప్ప మరో గత్యంతరం లేదు.

-విద్యారణ్య కామ్లేకర్

మగటిమి పుట్టకొక్కులు

యుగొస్లావియాలో ఓ మారుమూల ప్రాంతంలో ఉన్న "ప్రిల్జుబోవికా" అనే గ్రామానికి ప్రపంచం నలుమూలలనుంచి ప్రజలు తండోపతండాలుగా వెళుతున్నారు లైంగిక శక్తి సామర్థ్యాలను పెంపొందించే పుట్టకొక్కులు ఇక్కడ పెరుగుతున్నందువల్లే ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో ఈ కుగ్రామంలో వాలిపోతున్నట్టు తెలుస్తోంది నపుంసకత్వాన్ని పోగొట్టడంలో ఈ పుట్టకొక్కులకు పెట్టింది పేరట సంతానం లేనివాళ్ళు వీటిని తింటే వారికి పుట్టగొడుగుల్లాగ పిల్లలు పుట్టడం ఖాయమట మనసులో కామపరమైన కోరికలు చెలరేగుతున్నా, వయసు సహకరించని కారణంగా ఉసూరుమంటున్న వృద్ధులకు ఇవి పరమౌషధంగా పని చేస్తాయని చెప్పకొంటున్నారు కొన్ని వందల సంవత్సరాల క్రితం ఒక టర్కిష్ ప్రభువు ఈ పుట్టకొక్కులకున్న లైంగిక మహిమలను కనుగొన్నట్టు తెలుస్తోంది. ఇవి పెరుగుతున్న గ్రామం పేరైన "ప్రిల్జుబోవికా" అంటే అక్కడి స్థానిక భాషలో అక్రమ సంబంధం అని అర్థం.

రాజీనామా చేసిన మొదటి మంత్రి

మన దేశంలో కేంద్ర మంత్రి వర్గం నుంచి రాజీనామా చేసిన మొదటి మంత్రి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ. 1950 ఏప్రిల్ పందొమ్మిదవ తేదీన ఆయన నెహ్రూ మంత్రి వర్గం నుంచి రాజీనామా చేసి, తరువాత జనసంఘ్ పార్టీని స్థాపించారు.

తొలి జూబ్లీ సినిమాలు

1929లో మదన్ థియేటర్స్ వారు తీసిన 'కపాల కుండల' అనే మూకీ సినిమా కలకత్తాలో ఇరవై అయిదు వారాలపాటు ఆడింది భారతదేశపు మొదటి సిల్వర్ జూబ్లీ సినిమా ఇదే. అలాగే సిల్వర్ జూబ్లీ జరుపుకొన్న తొలి టాకీ హిందీ సినిమా ప్రభాత్ వారి "అమృత్ మంథన్". ఇది 1934లో విడుదలయ్యింది.

మొదటి మహిళా మేయర్

మన దేశంలో మొదటి మహిళా మేయర్ అయిన విశిష్టత సరాహ్ చెరియన్ కు చెందుతుంది ఆమె 1957లో మద్రాసు మేయర్ గా ఎన్నికయ్యారు.

సంపూర్ణ జలవినియోగానికి సమగ్ర వ్యూహం

భారతదేశంలో పదునాల్గు మహానదులు వుండగా అందులో మూడు మహానదులు ఆంధ్రప్రదేశ్ లోనే వున్నాయి. అందుకు తోడుగా వర్షపాతం కూడా అనుకూలంగా వుండడం మన అదృష్టం.

ఉత్తర తీర ప్రాంతంలో 1082 మిల్లీ మీటర్లు వర్షపాతంకాగా దక్షిణతీరప్రాంతంలో 915 మిల్లీ మీటర్లు, ఉత్తర తెలంగాణాలో 817 మిల్లీమీటర్లు, దక్షిణ తెలంగాణా 800 మిల్లీ మీటర్లు, రాయలసీమలో 670 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు అవుతున్నది. కనీస వర్షపాతం 700 మిల్లీమీటర్లు వుండవలసి వుంది. అందుకుగాను రాయలసీమలో సగటు వర్షపాతం తక్కువనేది తెలుస్తూనే వుంది. అందువలన ఆనాడు కరువు కాటకాలతో నష్టపోతున్న ఆంధ్రప్రాంతంలో సర్ ఆర్థర్ కాటన్, కెప్టెన్ ఓర్ మహాశయులు కృష్ణ, గోదావరులపై బ్రహ్మాండమైన భారీ ప్రాజెక్టులు నిర్మించి ఆంధ్రప్రజలకు మహోపకారం చేశారు. భారతదేశంలో అన్నపూర్ణగా ఆంధ్రప్రదేశ్ అలరారుతూ వుంది. కాని ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఆలోచిస్తే ఆంధ్రప్రదేశ్ లో దాదాపు తొంభయి వేల మిలియన్ల క్యూబిక్ మీటర్ల నీరు లభ్యమవుతున్నట్లు అంచనా. అందులో కొల్లేరు సరస్సుద్వారా పనికిరాకుండా పోతున్న పదిశాతం నీరు పరిశ్రమలకు, తాగడానికి పదిశాతం నీరు, మిగతా 72,000 మిలియన్ల నీటిలో 19000 మిలియన్ల నీరు ప్రాజెక్టులలో నిల్వచేశారు. ఇందులో 70 శాతం మాత్రమే కృష్ణానది బేసిన్ లో నిల్వచేశారు. 72,000 మిలియన్ల నీరు పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ మొత్తంగా జలాలు ఉపయోగించుకునే సమగ్రమైన భారీ పథకము ఆలోచన చేయకుండా ఎక్కడి అవుసరాలు అక్కడే తీర్చుకోవాలనే ప్రాంతీయ దృక్పథంతో రాజకీయ అధికారము అసరాగా తీసుకుని ఆలోచించుట ఏమాత్రం న్యాయంగాదు. సమగ్ర ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలం కావాలనే ఆలోచన ఎంత త్వరగా చేస్తే అంతమంచిది.

ఉన్నత భావాలతో ప్రాంతీయ దృక్పథం లేకుండా స్వతంత్ర జలయాత్రా బృందం కర్నాటక, కేరళ, తమిళనాడు, పర్యటించిన పదిమంది ఇంజనీర్ల జల యాత్ర బృందంలో వారి నాయకులు ప్రొఫెసర్ హెచ్. ఎమ్. దేశం విలేఖరుల సమావేశంలో స్వచ్ఛంగా తెలుగుగంగ కేవలం రాజకీయాలతో కూడిన జనాకర్షణ పథకమేనన్నారు.

అంతేగాకుండా మహామేధావి, భారతదేశమంతా సస్యశ్యామలం కావాలని ఆశించి, గంగా కావేరి రచన చేసిన డాక్టర్ కానూరి లక్ష్మణరావు కూడా ఇది నిరుపయోగమన్నారు. కేవలం రాష్ట్రాల అవుసరాలు తగాయిదాలు దృష్టిలో పెట్టుకుని మాత్రమే. తగాయిదాల పరిష్కారదృష్టితో 1955లో కృష్ణా,గోదావరి నదులు జలాల వినియోగం కృష్ణా,గోదావరి నదుల జలాల వినియోగం కొరకు "ఖోస్లా కమిషన్" నివేదిక అందజేసింది. 1976 లో పోలవరం బరాజ్ పై నివేదికను కూడా అందజేశారు. పేర్లుమాత్రం మార్చుకుంటూపోయి పోలవరంపై మొదటి నివేదిక 1978లో కేంద్రజలవనరుల సంఘానికి అందజేశారు.

కృష్ణానదిలో 2060 శతకోటి ఘనపుటడుగుల 75 % నికర జలాలుగా తేల్చి 560 టి. యం. సి.లు మహారాష్ట్ర, 700 టి.యం.సి. లు కర్నాటక, 800 టి.యం.సిలు ఆంధ్రప్రదేశ్ వాటాలుగా తేల్చారు.

ఆంధ్రప్రదేశ్ లో తన వాటాలో కృష్ణాప్రాజెక్టుకు 181-20 టి.యం.సి.లు

నాగార్జునసాగర్ కు	250-00
శ్రీశైలం ఆవిరి నష్టాలు	33-00
మైనరు ఇరిగేషన్లురు	116-26
రాయలసీమకు	101-90
హైదరాబాదు మంచినీటికి	3-90
16ఇతర ప్రాజెక్టులకు	82-74
	770-00

వినియోగించుకొనుటకు నిర్ణయించుకున్నారు.

కర్నాటక మాత్రం కేంద్రం అనుమతి లేకుండానే మైనర్ ఇరిగేషన్ స్కీములు ఎక్కువగా అమలు జరుపుతూ నీటి లెక్కలు తేల్చడంలేదు. సమిష్టి పర్యవేక్షణకు అంగీకరించడంలేదు.

1971-1972 ల కృష్ణానది జలాలు పరిశీలనలో 73 సం. ల చరిత్ర పరిశీలించి సగటున 2393 శతకోటి ఘనపుటడుగుల నీరు వున్నట్లుగా అందరూ అంగీకరించారు. అందువలన ఒకే దామాషాగా 333.టి.యం.సి మిగుల జలాలు వున్నవని, అవి రాయలసీమ బీడు భూములకు ఉపయోగించుకుంటామని నేడు "తెలుగు గంగ"కు అంకురార్పణ చేశారు.

పెద్దల ఆగ్రహానుగ్రహాల కారణంగా రాజకీయ దర్పం ప్రకటించుట వలనకూడా ఆలస్యమైంది. ఆలశ్యం ఖరీదుగా రు. 630 కోట్లునుండి 900 కోట్లకు పెరుగుతుంది.

అందువలన ప్రాంతీయాభిమానాలకు అతీతంగా ఆలోచించి ఆంధ్రప్రదేశ్ తో సమగ్రంగా జలాలు వినియోగం గూర్చి మాత్రమే ఆలోచించాలి.

ఒకవేళ ప్రతిష్టగా తీసుకుని మొండిపట్టుదలగా తెలుగుగంగ పూర్తిచేసినా ఫలితం శూన్యమేగాక కృష్ణానదిలో నీరు తెలుగుగంగ ద్వారా మద్రాసుకు చేరుట దుర్లభమనిన్నీ తెలుగుగంగలో ప్రవహిస్తున్న జలాలు స్థానే ఎనిమిదిలక్షల ఎకరాల పంట భూమి మరియు పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు కాలువ క్రింద జరుగుతున్న 38 వేల వ్యవసాయభూమి సాగునీటికి తప్పక యిబ్బంది కలుగుతుందని బీడుగా మారే అవకాశము లేకపోలేదని తెలుస్తుంది.

ప్రఖ్యాత ఇంజనీరు డాక్టర్ కె. యల్. రావు గారి అభిప్రాయం ప్రకారం కృష్ణాట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలను వ్యవసాయరంగాన్ని ఒక చదరంగంగా తయారుచేసి ఒక శతాబ్దికాలం నుండి వున్న డెల్టాను జలభావానికి గురిచేస్తుంది. అసాధారణమైన ఈ తీర్పు ప్రస్తుతం వున్న డెల్టాకు గాని ఇంతవరకు వున్న ప్రయోజనాలకు గాని తగినంత విలువ ఇవ్వలేదు. అంతేకాదు. ఈ తీర్పు ప్రకారం మైసూరు,మహారాష్ట్ర అవుసరాలు పూర్తిగా తీరిన తర్వాత మిగిలిన నదిజలాలు 22700 మిలియన్ల క్యూబిక్ మీటర్ల గరిష్టస్థాయి వరకు మాత్రం కేటాయించడం జరిగింది. ఇట్లా సరఫరా చేసే జలాలకు కనిష్ట స్థాయిని నిర్ణయించడం ప్రమాదకరమైన పద్ధతి" అన్నారు.

కృష్ణా బేసిన్ లో శ్రీశైలం అవతల వున్న భూభాగంలో జలసమృద్ధి లేనేలేదు. నీటి సౌకర్యం కల్పించాలంటే తుంగభద్ర రిజర్వాయరులనుండి జల సమృద్ధి కల్పించాలి. అందుకు ఒక మార్గం మాత్రమే వుంది. గంగా-కావేరి లింకు మాత్రమే! అది వెంటనే సాధ్యంకాదు.

గోదావరి నీటిని కృష్ణకు మళ్లింపు ద్వారా తప్పక సాధ్యపడుతుంది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించగల శక్తి వుంది. ఇప్పటికే యితర రాష్ట్రాల సమ్మతి పొందిన పోలవరం ప్రాజెక్టు అటు కృష్ణాజలాల సమృద్ధికి ఇటు విశాఖ వరకు అవుసరాలు తీర్చగలిగే జలసమృద్ధి విశాఖ వుక్కుకు నీటి సరఫరా చేస్తూ రాష్ట్రానికే ప్రగతి దీపం నిలుస్తుంది.

నదిగర్భంలో 5714 అడుగుల పొడవు, 150 అడుగుల ఎత్తులో మట్టి ఇసుకరాయి సముదాయంతో ఓ డాము నిర్మిస్తే కుడివద్దున 2974 అడుగుల పొడవు, 150 అడుగుల లోతులో మట్టి యిసుక రాయి సముదాయంతో ఓడామ్ నిర్మించవచ్చును నదికి కుడిఒడ్డున 2974 అడుగుల పొడవు గల "స్పిల్ వే" వరదనీరు పోయేందుకు వీలుంటుంది 113 మైళ్ల పొడవు గల ఎడమ కాల్వ 174 మైళ్ల పొడవుగల కుడి కాల్వ త్రవ్వవచ్చు. నదికి ఎడమ దిశలో కొండలు నానుకొని విద్యుత్ ఉత్పాదన ప్లాంటు వుండడం మొత్తం సుమారు 3000 కోట్ల రూపాయలు- కాగలదని అంచనా. నిర్మాణ ఫలితాలు ఆలోచిస్తే ఈనాడు నీటికి అలమటిస్తున్న విశాఖ ఉక్కు-ప్రజల మంచినీటి సమస్య పరిష్కారమౌతుంది. ఏడు లక్షల ఎకరాల పంటచేలకు నీరు 109లక్షల టన్నుల ఆహారపదార్థాల ఉత్పత్తి-600 కోట్ల రూపాయల ఆదాయము-960 మెగావాట్ల విద్యుత్తు లభిస్తుంది. అంతేగాక కృష్ణానదిలోనికి ఎనభైవేల శతకోటి ఘనపుటడుగుల నీరు పంపడం జరుగుతుంది. రాజమండ్రి నుండి విశాఖవరకు 406 గ్రామాల దాహం తీర్చడంతోబాటు, విశాఖ ఉక్కుకు 2,34,400 మిలియన్ల ఘనపుటడుగు నీరు లభ్యమౌతుంది. 1981 సం లో 10 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు

పోలవరం ప్రాజెక్టు కొరకు ప్రయత్నిస్తే తప్పక విజయం సాధించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం చర్చించి పరిష్కరించవచ్చును. గంగ- కావేరి లింక్ కాల్వలద్వారా జలాల ఉపయోగం కొరకు ప్రయత్నంలో భాగంగా వుంటుంది. గంగ-కావేరి లింక్ కాలువల్లో భాగంగా రాజస్థాన్ థార్ ఎడారి ప్రాంతంలో కాలువ నిర్మించి సస్యశ్యామలం చేశారు

-కర్రి అప్పారావు

భిక్షుక చైతన్యం.....?

"ప్రపంచ కార్మికులారా ఏకంకండు" అని లెనిన్ మహాశయుడు ఏ ముహూర్తాన పిలుపిచ్చాడోకాని, కార్చిచ్చులా అది ప్రపంచాన్నంతా చుట్టేసింది. డెబ్బైఏళ్ళ పాటు దేశ దేశాలనూ ఊపేసింది!

అయితే అది కమ్యూనిస్టులకూ, కార్మిక వర్గానికేకాదు, తారక మంత్రంలా పనిచేసినది. అన్ని వృత్తులూ, అన్నిజాతులూ, అన్ని కులాలకు అది గొప్ప నినాదమయింది. 'మహత్తరమయిన విప్లవాలు విప్లవ లక్ష్యాలూ ఎలా సాగలాగి, చాకిరేవు పెట్టి, ఉతికి ఆరవేస్తుంటారో ఈ డెబ్బైఏళ్ళలోనే అది రుజువయింది.

'ప్రపంచం....ఏకంకండు' అన్న నినాదం ఇప్పుడిక కమ్యూనిస్టులదో, కార్మిక వర్గానిదో ఎంతమాత్రమూ కాదు. కానేకాదు -

'అఖిల....కుల యోధులారా 'ఏకంకండి!'

'యావద్భారత....గోత్రికులారా లేవండి'

- వంటి వాటిదాకా ఆ 'చైతన్యం' వెల్లువై ప్రవహించింది. తాజాగా ఈ విప్లవంలోకి వచ్చిన వారు - కొన్నాళ్ళక్రితం - పతితలు! 'ప్రపంచ వ్యాపిత పడుపు సోదరీమణుల్లారా ఏకకండి!' అంటూ బొంబాయిలో, ఢిల్లీలో, నాగపూర్ లో 'పతిత' శిరోమణులంతా చేరి సభలూ-సమావేశాలు ప్రదర్శనలు నిర్వహించారామధ్య.

'ప్రపంచ వ్యాపిత భిక్షుకులారా, ఐక్యం కండి' అన్న నినాదంతో జైపూర్ లో భిక్షుకులంతా కలిసి ఆమధ్య 'అ.భా. బిచ్చగాళ్ళ సమాఖ్య' ఒకటి సంస్థాపించుకున్న వార్త పత్రికల్లోనే వచ్చింది. దీనికి శ్రీ 'కెన్నా' అనే కేరళ భిక్షుకుడు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడుకూడా. ఆ తరువాత వాళ్ళక్కడ ఓ ఊరేగింపు, బహిరంగ సభ కూడా నిర్వహించారు.

'కుటుంబాల పోషణ కోసం ఏ దొంగపనో, దెబ్బ పనో చేయకుండా విజాయితీగా భిక్షమెత్తుకునే నచ్ఛీలుర సమాజమిది' అని ఆ మహాసభ ఉద్బోధించింది.

భయపడకండి, భిక్షకుల హక్కుల్లో వారి పోరాట ధ్యేయాల్లో 'భిక్షం వేయించుకోడం' జన్మహక్కుగా వాళ్ళు ప్రకటించలేదు!

'జీవి'

జనఘోష

నానాటికీ తీసికట్టు భారత్ క్రికెట్టు

న్యూజిలాండ్ పర్యటనలో ఘోర వైఫల్యం తర్వాత మన క్రికెట్ జట్టు షార్జాలో జరిగిన ఆస్ట్రలేషియా కప్పులో కాస్త ఒళ్ళు దగ్గర వుంచుకొని ఆడుతుందని ఊహించిన మాలాంటివారిని నిరుత్సాహపరుస్తూ అతి ఘోరంగా ఆడి మన జట్టు ఓడిపోవటం, ఆఖరికి శ్రీలంక చేతిలో సైతం ఓడిపోవటం శోచనీయం! మన ఆటగాళ్ళల్లో గెలుపొందాలన్న పట్టుదల లోపించింది! ఇంతకంటే అధోగతి మరోటి వుండదు. మన క్రికెట్ రంగం భవిష్యత్తు ముఖ్యంగా ఒక రోజు ఆటలో అతి దీనావస్థలో ఉందని చెప్పకతప్పదు! మన ఆటగాళ్ళు లేనిపోని తొందరపాటుతో, ముఖ్యంగా పాకిస్తాన్ తో ఆడేటప్పుడు ఒక విధమైన ఒత్తిడికి గురై ఆడుతున్నారనిపిస్తోంది. దీనివల్ల ఎన్నో అమూల్యమైన విజయాలని చేజార్చుకొన్నామని చెప్పకతప్పదు. షార్జాలో మన బౌలింగ్ కూడా అతి దారుణంగా ఉందని చెప్పక తప్పదు. మణీందర్ సింగ్, హిర్వానీ, అయూబ్ లు ఉన్నా మరోలా ఉండేదేమో అనిపిస్తోంది! ఏది ఏమైనా మన సెలక్టర్లు చాలా తెలివైన వాళ్ళు! వాళ్ళు జట్టు ఎంపికలోనే మన జట్టుని బలహీనపరిచారు, మిగతా భాగం మన ఆటగాళ్ళు బాధ్యతారహితంగా ఆడి పూర్తి చేశారు. ఇంక మనకి అధోగతే క్రికెట్ ఆటలో! ఏది ఏమైనా మన దూరదర్శన్ అధికారులనీ, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్నీ మెచ్చుకొని తీరాలి, అమూల్యమైన ప్రజాధనాన్ని షార్జా పోటీల రిలేకి ఖర్చు చెయ్యకుండా ఆదా చేశారు. వారికి నా అభినందనలు!

అసలే విద్యార్థులకి పరీక్షా సమయం, చాలా మంది తల్లితండ్రులు కూడా బాధపడి ఉండేవారు. కాని అలా జరుగనందుకు సంతోషంగా ఉంది.

సి. రవితేజస్వి
చింతలూరు

భ్రష్టుపట్టిస్తున్న సినిమాలు, అశ్లీలపత్రికలు

నేటి యువతరం చుక్కాని లేని నావలో పయనిస్తోంది. ఏదైనా పని చేయటం న్యూనతగా భావించటం జరుగుతుంది. దేశ సంస్కృతిని గురించి తెలుసుకోవటం, జన్మనిచ్చిన తల్లి-దండ్రులను ధిక్కరించడం, విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టి తిరుగుబోతులుగా, సోమరులుగా తిరిగి సాంఘిక జీవన స్రవంతిలో మురికిని చేరుస్తున్నారు. తమను గురించి తాము ఆలోచించుకోవటం కాక, పరాయి దేశాల సంస్కృతిని గురించి ఆలోచించి, పరిశీలనలు జరిపి, అక్కడి పద్ధతులను తమ జీవితాలకు మార్గదర్శకాలుగా తీసికోవటం ఎక్కువవుతున్నది.

ఈ యువతరం ఈ విధంగా భ్రష్టు పట్టి పోవటానికి కారణం ఏమిటి? యువతరమే కాకుండా మొత్తం సమాజం పెడమార్గం పట్టడానికి అనేక కారణాలు వుండవచ్చును. వాటిలో బలమైన కారణం 'సినిమాలు,' సాంస్కృతి. అసలు మన భారతీయ సంస్కృతిక పతనానికి కారణం గత 15 ఏళ్ళగా వస్తున్న సినిమాలే! వాటికి తగ్గట్లుగా నేడు వస్తున్న పత్రికలు సెక్స్ ను ప్రేరేపించే బొమ్మలు, ప్రకటనలు యధాశక్తిగా గుప్పించి తమ వ్యాపార నీతిని బహిరంగంగా తెలియపరుస్తున్నాయి. అందుకు పాఠకుల్నే పావులుగా ఉపయోగించుకున్నాయి!

ఎట్లాగైనాసరే దీనికి అడ్డుకట్ట వేయకపోతే భావితరాలు మనల్ని క్షమించవు. ముఖ్యంగా సెక్స్ సంబంధమైన విదేశీ సినిమాలు రాకుండా నిషేధించాలి. నాటక రంగాన్ని పునరుజ్జీవింపచెయ్యాలి. 'సినిమా కళ' పేరుతో కోట్లు కూడబెట్టిన నటీనటులు తలచుకుంటే ఏమైనా చేయగలరు! వారి అమూల్యమైన చల్లని చూపులు నాటకరంగంపై ప్రసరింపచేస్తే మన భారతమాత తన వేడి నిట్టూర్పులు మానుకుని మలయ మారుతాన్ని ఆస్వాదించగలదు! యువ జనులలో ఆలోచనాశక్తి పెరిగే అవకాశం కలుగుతుంది!

గద్దె సాంబయ్య
కొలకలూరు

'విశాఖ ఉక్కు!'

విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు-
అని- ఏనాడో ఎలుగెత్తి చాటాము!
అంతులేని తర్జన భర్జనలతో
సాధ్యా సాధ్యాల మీమాంసలతో
ఆమరణ నిరాహార దీక్షలతో
మూడు పదుల ఆత్మార్పణంతో
తెన్నేటివారి అవిశ్రాంత కృషితో
శంకుస్థాపనకు నోచుకుంది!...
ఆపై దశవర్షాలకు నిర్మాణం మొదలై
చాల తరుగారిష్టాలు దాటి
ఫండ్స్ కొరతతో అలమటించి

ఏడువేలకోట్ల వ్యయంతో
సంపూర్ణత్వాన్ని సాధించుకొని
ప్రధానిచే- జాతికి అంకితమైన ఈ
ఉక్కు
దేశ సౌభాగ్యానికో పెద్ద చెక్కు!

తుళ్లూరి రామమోహనరావు
గుంటూరు

'గోబి'రూలు...గొప్పరూలు!

ఎంత పెద్ద చదువులు చదివినా ఆరోగ్య విజ్ఞానం, లైంగిక విజ్ఞానం లేక చెప్పరాని బాధలకు గురవుతున్నారు.

ప్రపంచంలో ఏటా 5 లక్షల మంది మహిళలు ఆరోగ్య జ్ఞానం (ముఖ్యంగా ప్రసవ సమయానికి ముందు) లేకుండడంచేత, 'ప్రసవ సంబంధ సమస్య'లతో మరణిస్తుండగా, ప్రసవానంతరం ఇంకో పది లక్షల మంది మహిళలు మరణిస్తున్నారు.

శరీరశాస్త్రం ప్రకారం, శరీర అవయవాలు పూర్తిగా ఎదిగిన తర్వాతనే, అంటే పురుషునికి 21 సంవత్సరాలు, స్త్రీకి 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేసుకోవటం మంచిది. బాల్య వివాహాల వలన తల్లి, తండ్రి, బిడ్డలందరికీ, అనారోగ్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా దాపురించవచ్చును. మూఢనమ్మకాలకు బలైన కొందరు 'దేవుడిచ్చిన సంతానాన్ని కాదనటమేమిట'ని, అదే తమ పని అన్నట్టు కనేస్తూనే ఉంటారు తర్వాత రాబోయే కష్టాల గురించి పాపం, వారు ఊహించరు.

అధిక సంతానం అటు కుటుంబానికి, ఇటు దేశానికీ నష్టాన్ని కల్గిస్తుంది 18 సంవత్సరాల్లోపు, 35 సంవత్సరాల తర్వాత గర్భాన్ని దాల్చడం తల్లికి ఏ మాత్రమూ మంచిది కాదు. అలాగే బిడ్డకూ బిడ్డకు ఎడం ఉంచితే బాధలూ పడం! కాన్పుల సంఖ్య, తగ్గితే ఆరోగ్యం మెరుగవుతుంది-వైద్య పరిశోధనలు, శాస్త్రం ఘోషిస్తున్న సంగతులే ఇవి!

గర్భిణీ స్త్రీలు తగు ఆహారాన్ని తీసుకోవాలి. డాక్టరు సలహా మేరకు అవసరమనుకొంటే మందులు వాడుకోవాలి. బాల్య వివాహాలు మానాలి పిల్లలకు నిర్ణీత సమయాల్లో తగు టీకా మందులనూ ఇప్పించాలి.

పిల్లల విషయంలో తల్లులు, "GOBI నియమాన్ని పాటించాలి 'G' అంటే "GROWTH MONITORING" (పెరుగుదలను గమనించుట), 'O' అంటే "ORAL REHYDRATION" (బిడ్డ శరీరం నుంచి నీటిని పోకుండా చూచుట), 'B' అంటే "BREAST FEEDING" (బిడ్డలకు తల్లిపాలనిచ్చుట), 'I' అంటే "IMMUNISATION" (రోగనివారణ చర్యలు)! ఈ 'గోబి' సూత్రాన్ని పాటించి, బిడ్డలను సంరక్షించాలి!

కవిబాబు

టాపర్ర్యాంకులవారు వీరే

(1వ పేజీ తరువాయి)

ఎల్చా వినోద్‌కుమార్	సెయింట్ గాబ్రియల్స్ హైస్కూలు, కాజీపేట, వరంగల్	545	6
కొమరగిరి నాగేంద్రబాబు	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు (బాలుర) గండిపాలెం, నెల్లూరు	544	7
ఆర్.వి.వంశీకృష్ణ	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు, కొడిగెనహళ్ళి, అనంతపూర్	544	7
ఎస్.కె. హనుమంతరెడ్డి	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు, కొడిగెనహళ్ళి, అనంతపూర్	543	8
మోటు పోతుల రమేష్	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు(బాలుర) హైస్కూలు, బండారపల్లి, వరంగల్	543	8
కన్నం నారాయణ	ఎ.పి.రెసిడెన్షియల్ (బాలుర) పెద్దాపూర్ కాంప్, కరీంనగర్	542	9
ఎం.నరహరి	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు (బాలుర), పోచంపాడ్, ఎస్ఆర్. ప్రాజెక్ట్ నిజాంబాద్	542	9
పెండ్యాల సుధాకరరెడ్డి	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు (బాలుర) పెద్దాపూర్ కాంప్, కరీంనగర్	542	9
బి.వూల్‌సింగ్	ఎపి.రెసిడెన్షియల్ హైస్కూలు (బాలుర) పోచంపాడ్, ఎస్.ఆర్.ప్రాజెక్ట్, నిజాంబాద్	542	9
మదనప్పగారి ఎర్రప్ప	ఎ.పి.రెసిడెన్షియల్ స్కూలు కొడిగెనహళ్ళి, అనంతపూర్	542	9
బండారు సూర్యప్రకాశరావు	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు, భూపతిపాలెం, తూర్పుగోదావరి	542	9
వెమూరి అశోక్ కుమార్	విశ్వోదయ హైస్కూలు(బాలుర) కావలి, నెల్లూరు	541	10
అమంచెర్ల సుందర్	ఎల్.ఆర్.జి.హైస్కూలు, ఇఎం., అనంతపూర్	541	10
క్యాదారి రాజేందర్	ఎ.పి.రెసిడెన్షియల్ (బాలుర), పెద్దాపూర్ కాంప్, కరీంనగర్	541	10
చాట్ల చక్రపాణి	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు, హిల్‌కాలనీ నాగార్జునసాగర్, నల్గొండ	541	10
గుండాజి జగదీశ్వర్	ఎ.పి.రెసిడెన్షియల్ హైస్కూలు, హిల్‌కాలనీ, నాగార్జునసాగర్ నల్గొండ	541	10

స్థాపితం:1988 ఫోన్:473474

"ఫిజిక్స్" సబ్జక్ట్ పై
ఎన్నోపాఠ్యగ్రంథాలను రచించి ప్రచురించిన, నాలుగు దశాబ్దాలుగా
"ఫిజిక్స్" అధ్యాపకత్వంలో నిష్ణాతులైన ప్రొఫెసర్
వి.వి.కృష్ణారావు గారి ఆధ్వర్యంలో...

మరియా మాంటిసోరి రెసిడెన్షియల్
జూనియర్ మహిళా కళాశాల
టిక్కిల్ రోడ్ • సిద్ధార్థనగర్ • విజయవాడ-520010

- జూనియర్ ఇంటర్ M.P.C, Bi.P.C. గ్రూపులకు ప్రవేశ పరీక్షలు: 22-5-90.
- 3 దశాబ్దాలుగా విద్యారంగంలో విశేషానుభవం గల అధ్యాపక బృందంచే ఉత్తమ శిక్షణ
- నిర్దిష్టమైన వ్యక్తిగత శ్రద్ధ- ఆరోగ్యకరమైన ఆహారం
- అన్నిసదుపాయములు గల ఆధునిక భవంతులతోపాటు సురక్షిత వసతి.
- సీనియర్ ఇంటర్‌లో కొద్ది సీట్లుకు అడ్మిషన్లు కలవు.

క్లాసులు ప్రారంభం: 3-6-90 నుండి

గౌరవ సలహాదారు:
డా॥ వి.కోటేశ్వరమ్మ M.A.,B.Ed., Ph.D.
(డైరక్టర్ & కరస్పాండెంట్: మాంటిసోరి మహిళా కళాశాల-విజయవాడ)

ఛైర్మన్: కౌన్సిల్ ఆఫ్ స్టడీస్
వి.వి.కృష్ణారావు M.Sc.,B.L.
(ఫిజిక్స్ హెడ్ (రిటైర్డ్) లయోలాకాలేజి మాజీ ప్రొఫెసర్: ఏడెన్ యూనివర్శిటీ. ఏమెన్)

అమెరికాలో తలపడనున్న పాక్-ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు

సిడ్నీ, మే 8 : చిరకాల ప్రత్యర్థులైన ఆస్ట్రేలియా-పాకిస్తాన్ క్రికెట్ జట్లు ఈనెలలో అమెరికాలో జరిగే రెండు ఒకరోజా పోటీలలో పరస్పరం తలపడతాయని ఆస్ట్రేలియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ముఖ్య కార్యనిర్వాహకుడు డేవిడ్‌రిచర్డ్స్ తెలిపారు. మే 12న న్యూయార్క్‌లోనూ, 19న లాస్ ఏంజిల్స్‌లోను ఆ రెండు జట్లు తలపడనున్నాయి.

గత శుక్రవారం షార్జాలో జరిగిన ఆస్ట్రలేషియా కప్ టోర్నీ ఫైనల్స్‌లో పాకిస్తాన్ జట్టు 36 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి కప్‌ను కైవశం చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే. అమెరికాలో క్రికెట్‌ను ప్రోత్సహించేందుకుగాను ఈ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు.

ఈ పోటీలలో పాల్గొనటానికి ఆస్ట్రేలియా కెప్టెన్ అలాన్ బోర్డర్ అసక్తత వ్యక్తం చేయటంతో ఆ జట్టు నాయకత్వ బాధ్యతలను ఓపెనర్ డేవిడ్ బూన్ స్వీకరిస్తారు. జెఫ్‌మార్ష్, గ్రెగ్ క్యాంప్ బెల్, సైమన్ ఓడానెల్, మార్క్ టేలర్‌లు ఈ పర్యటనలో పాల్గొనటంలేదు.

కిన్నెర, ఆహుతి ప్రసాద్

"కడలి తరంగం" ప్రోగ్రెస్

రఘు హీరోగా శ్రీ సౌజన్య ఆర్ట్ క్రియేషన్స్ సంస్థ-యువ దర్శకుడు పోసా దర్శకత్వంలో నిర్మిస్తున్న 'కడలి తరంగం' చిత్రం 90 శాతం పూర్తయింది. హీరో రఘు ఫైట్స్‌లో డూప్‌లేకుండా చేశారు. ఇప్పటి వరకూ ఎన్నో ప్రేమ కథా చిత్రాలు వచ్చాయి. వాటికి భిన్నంగా ఈ 'కడలి తరంగం' ప్రేమ కథా చిత్రం రూపొందుతుంది. మేలో జరిగే చివరి షెడ్యూల్లో రెండు పాటలు, రెండు ఫైట్స్, ప్యాచ్ వర్క్ చేయడంతో చిత్రం పూర్తవుతుంది అని దర్శకులు పోసా తెలిపారు.

రఘు, లిజీ, ఆహుతి ప్రసాద్, వినోద్, హేమసుందర్, కిన్నెర, సాక్షి రంగారావు, టెలిఫోన్ సత్యనారాయణ, పట్టాభి, నరేంద్ర, నూతన నటి సాహితి ముఖ్యపాత్రలు ధరించారు.

ఈ చిత్రానికి సంగీతం: చంద్రశేఖర్, కెమెరా: తార, కళ: బాబ్జీ, నృత్యాలు: చిన్న, కూర్పు: అనిల్ మల్నాడ్, కాస్ట్యూమ్స్: కోటేశ్వరరావు, ప్రొడక్షన్: శివాజీదొరై, కో-డైరెక్టర్: సత్తిబాబు, అసోసియేట్స్: అప్పారావు, స్టిల్స్: ప్రసాద్, ఫైట్స్: అప్పారావు, సాంకేతిక శాఖలు నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రానికి నిర్మాతలు: యం. జ్యోతి అరుణ, వై. చిరంజీవిరెడ్డి. కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం: పోసా.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S.Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003, Editorial Adviser S. Radhakrishna, Editor G. Sreeramamurthy, (Vijayawada), phone: Business: 61247, 61248, Editorial: 75667.

వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠ

విజయవాడ, మే 8 : ఇక్కడ రామకృష్ణపురంలో శ్రీ అద్దంకి ప్రసాద్ ఆధ్వర్యాన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ వైభవోపేతంగా జరిగింది. శ్రీ రామానుజ జియ్యర్ స్వామి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సర్వశ్రీ నెమలికంటి వెంకటేశ్వర్లు, రత్నప్రసాద్, పట్టాభి రామారావు ప్రభృతులు బ్రాహ్మణయువ సేవా సమితి ఈ కార్యక్రమానికి తోడ్పడ్డారు.

పూనమ్‌జవేరీ

శ్రీ రాఘవేంద్రఫిలింస్ 'అంతర్యుద్ధం'

ప్రముఖ నటుడు- యం. బాలయ్య

సినిమా

సమర్పణలో శ్రీ రాఘవేంద్ర ఫిలింస్ అధినేత కె.ఎస్. రామకృష్ణ నిర్మించిన చిత్రం మేలో విడుదలకానున్నది. మాజీ మంత్రి బంగారప్ప కుమారుడు కుమార బంగారప్ప ఈ చిత్రంలో హీరోగా నటించాడు. పాటల్లోనూ, ఫైట్స్‌లోనూ కుమార బంగారప్ప అద్భుతంగా చేశాడు. చిత్రంలోని అయిదు పాటలు చాలా రిచ్‌గా తీశారు.

కుమార బంగారప్ప, అశ్వినీభావే, పూనమ్‌జవేరీ, సి. ఆర్. సింహ, శ్రీనాధ్, మాస్టర్ మంజునాథ్ చిత్రంలోని ముఖ్య పాత్రలు ధరించారు.

రచన: వసంతకుమార్, పాటలు: రాజశ్రీ, సంగీతం: సంగీతరాజా, కెమెరా: మాపాక్షి, సమర్పణ: యం. బాలయ్య, దర్శకత్వం: కె. వి. జయరామ్, నిర్మాత: కె. ఎస్. రామకృష్ణ.

-కె. ఉమామహేశ్వరరావు

సిటిజన్ కప్ విజేత స్టెఫీగ్రాఫ్

హాంబర్గ్, మే 8: ఇక్కడ జరిగిన 3 లక్షల 50 వేల డాలర్ల సిటిజన్ కప్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రపంచ నెంబర్‌వన్ క్రీడాకారిణి స్టెఫీ గ్రాఫ్ టైటిల్ సాధించింది. సోమవారం నాటి ఫైనల్స్‌లో స్టెఫీగ్రాఫ్ 5-7, 6-0, 6-1 స్కోరుతో ఫ్రెంచ్ ఓపెన్ విజేత అరంటా శాంచెజ్ వికారియోను ఓడించింది. ఈ టోర్నమెంట్‌లో స్టెఫీగ్రాఫ్ టైటిల్‌ను గెల్చుకోవటం వరుసగా ఇది నాల్గవపర్యాయం.

తొలి సెట్‌ను కోల్పోయిన అనంతరం స్టెఫీగ్రాఫ్ విజృంభించి ఆడి ప్రత్యర్థిని మట్టికరిపించింది. చివరి రెండు సెట్లలో స్టెఫీ సర్వీసింగ్, బ్యాక్ హ్యాండ్ షాట్లు అద్భుతంగా వున్నాయి.

గ్రీమ్‌హిక్ సెంచరీ

లండన్, మే 8: వర్సెస్టర్ షైర్ నాటింగ్ హామ్ షైర్ జట్లమధ్య సోమవారం ఇక్కడ జరిగిన 40 ఓవర్ల క్రికెట్ పోటీలో వర్సెస్టర్ షైర్ జట్టు 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వర్సెస్టర్ షైర్ జట్టు నిర్ధారిత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేయగా నాటింగ్ హామ్ షైర్ జట్టు 160 పరుగులకే కుప్పకూలిపోయి ఓటమి పాలయ్యింది.

వచ్చే సీజన్‌లో ఇంగ్లండ్ జట్టుతో ఆడేందుకు అర్హత సంపాదించిన గ్రీమ్‌హిక్ అద్భుతంగా ఆడి 114 పరుగులు చేసి అజేయంగా మిగలటం ఈ మ్యాచ్‌లోని ముఖ్యవిశేషం. వర్సెస్టర్ షైర్ తరఫున ఆడిన గ్రీమ్‌హిక్ మొత్తం 105 బంతుల నెదుర్కొని 114 పరుగులు చేశాడు. అతని స్కోరులో 8 బౌండరీలు, 2 సిక్సర్లు వున్నాయి. 1988లో యార్క్‌షైర్‌పై జరిగిన లీగ్ పోటీలో 111 పరుగులు చేసిన గ్రీమ్‌హిక్ సోమవారం తన రికార్డును అధిగమించాడు.

వర్సెస్టర్ షైర్ జట్టు చివరినాలుగు ఓవర్లలో 42 పరుగులు జతచేయటం ఆజట్టు విజయానికి బాగా ఉపకరించింది. తొలి ఓవర్‌లోనే క్రిస్ బ్రాడ్, టిమ్ రాబిన్సన్‌ల వికెట్లను కోల్పోయిన నాటింగ్ హామ్ షైర్ జట్టు అతర్వాత కోలుకోలేకపోయింది. పాల్ జాన్సన్ మాత్రం నిలకడగా ఆడి 58 పరుగులు చేయగలిగాడు.

కృతజ్ఞతాభివందనములు

తూ॥గో॥జిల్లా అత్తిలిలో జరిగిన మా తండ్రిగారు శ్రీపెమ్మరాజుబాపిరాజుగారి షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి శుభాశీస్సులు అందించిన పెద్దలకు,కవులు,కళాకారులకు వేదపండితులకు,అభినందించిన బంధుమిత్రులకు మా కృతజ్ఞతాభివందనాలు సమర్పించుకొంటున్నాము.

స్వయంగా కృతజ్ఞతలు అందజేయలేకపోయినందుకు మన్నించకోరుచున్నాము.

కుమారులు / కుమార్తెలు

నమస్కారములతో
[illegible]
సూర్యనరేంద్ర
శ్రీనివాస
శ్రీకృష్ణరాజేంద్ర
ఉదయభాను
సూర్యకళ
విజయశ్రీ

SILVER STREAK
Bunder Road, Near BENZCIRCLE,
VIJAYAWADA-10
15% Offers You
Discount
&
FREE Gifts
• Gift Coupons
LAST 2 DAYS
On the Occassion of
its 2nd Anniversary

ది కల్పవల్లి కోఆపరేటివ్ స్టోర్సులిమిటెడ్

(సూపర్‌బజార్) గుంటూరు

నేడే 'తారకరామా' కాంప్లెక్స్‌కు ప్రారంభోత్సవం

ప్రగతి పథంలో గుంటూరు కల్పవల్లి సూపర్‌బజార్

(నిమ్మరాజు చలపతిరావు)

ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగం అత్యంత ప్రధాన పాత్ర వహిస్తోంది. ముఖ్యంగా సూపర్‌బజార్‌లు సామాన్య ప్రజానీకానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. అయితే వానిలో చాలా భాగం నిధులకొరత, చాలీ చాలని మూలధనం వంటి వాని వల్ల నిర్వహణలో కొన్ని యిబ్బందులను ఎదుర్కొనక తప్పటం లేదు. కాని గుంటూరులోని ది కల్పవల్లి కో ఆపరేటివ్ స్టోర్సు (సూపర్ బజార్)కు ప్రజాస్వామ్య పద్ధతిలో మూడవ సారి ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం వినిమయదారుల సేవయే ధ్యేయముగా పెట్టుకొని స్టోర్సు పురోభివృద్ధికి ఎనలేని కృషి చేయుచున్నారు. సభ్యత్వమును 4213వకు పెంచుకొనుటతో పాటు క్రమక్రమంగా ఎక్కువ వనరులను చేకూర్చుకొని కనీస లాభములతో గత 19 సంవత్సరములకన్న మిన్నగ వ్యాపారము చేయుట విశేషము. శ్రీ కొర్రపాటి వెంకటనారాయణ పాలకవర్గ అధ్యక్షులుగా, శ్రీ పొందూరు వెంకట్రావు మేనజింగ్ డైరెక్టర్‌గానున్నారు.

నిత్యావసర వస్తువులు, కంట్రోలు సరుకులు, జనతా చీరెలు-ధోవతులు ప్రజలకు సరసమైన ధరలకు సరఫరా చేయుచున్నారు. ఈ కార్యక్రమాలేగాక పాఠ్య పుస్తకములు, నోటు పుస్తకములు అమ్మకము గణనీయముగా పెరిగినది. 1989-90లో పాఠ్య పుస్తకములను రు. 25,75,250-00లు మేరకు స్టోర్సు వారు తయారు చేయించిన రు. 7,70,000/-లు విలువ చేసే నోటు పుస్తకములు మరియు రు. 4,50,000/-లకు ప్రభుత్వమువారి లేపాక్షి నోటు పుస్తకములు మున్నెన్నడూ లేనంతగా అమ్మకాలు జరపటం చెప్పుకోదగిన విషయం. అంతేగాక గత ప్రభుత్వం చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గుంటూరు జిల్లాలోని అన్ని మండలములందు ఆకుపచ్చ రేషన్ కార్డులున్న కుటుంబీకుల 1, 2, 3 తరగతుల పిల్లలందరకు ఉచిత పుస్తకముల పంపిణీ చేయటం గూడ జరిగిందని డైరెక్టర్ శ్రీ శాఖమూరు శివరాంబాబు అన్నారు.

ఇవిగాక వినియోగదారులకు దీపావళి పండుగ సందర్భంలో బాణాసంచాను అతి సరసమైన ధరలకు ఎక్కువ అమ్మకాలు జరిపారు. సంఘ సభ్యులకు బాణాసంచా అమ్మకాలపై పదిశాతం, వస్త్రాలపై ఐదు శాతం రాయితీ యిస్తున్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థలలో ఉద్యోగులకు సులభవాయిదాలలో తిరిగి చెల్లించు అరువు పద్ధతిపై వస్త్రములు ఇవ్వటం వల్ల వస్త్రాల వ్యాపారం పెరగడంమేగాక క్రొత్త క్రొత్త రకాలు స్టోర్సుకు వస్తున్నాయి. ఈ స్టోర్సు సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ హాస్టళ్ళకు, పబ్లిక్ స్కూళ్ళకు ఆసుపత్రులకు, జిల్లా ప్రజాపరిషత్ తదితర ప్రభుత్వ సంస్థలకు సరకులను సరసమైన ధరలకు సకాలంలో సరఫరా చేసి పలువురి ప్రశంసలనందుకొన్నారు.

దాదాపు 20సంవత్సరాల నుండి అలినేషన్ కాకుండా అపరిష్కృతంగా ఉన్న స్టోర్సు స్థలము, అందలి భవనములు స్టోర్సు పేరిట బదిలీ చేయటంలో ప్రస్తుత పాలకవర్గంవారు కృతకృత్యులైనారు. కాని యిందుకుగాను వీరు ప్రభుత్వమునకు 17 లక్షల రూపాయలు చెల్లింపవలసియున్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అంత పెద్ద మొత్తాన్ని ప్రభుత్వమునకు కట్టలేక ప్రభుత్వంవారు నిర్ణయించిన విధంగా స్థలము గజము 1కి రు. 360/-లు కాక లోగడ కోరిన విధంగా రు. 150/-లకు ఇవ్వవలసినదిగా ప్రపోజల్సు పంపియున్నారు. దాని ప్రకారం స్టోర్సు స్థలము అందలి భవనములు కలిపి రు. 6,40,966/- చెల్లించవలసియున్నది. దీనిని కూడా తగ్గించు ప్రయత్నములు జరుగుచున్నాయి. ఏది ఏమైనా ఈ జటిల సమస్యకు పరిష్కరించటం ముదావహం. 'ఇప్పుడా స్థలంలో 3లక్షల 25 వేల రూపాయల ఖర్చుతో "తారకరామ" కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. స్టోర్సు చరిత్రలో ఇదొక ముందడుగు.

ఈ విధంగా నిరంతర ప్రజాసేవలో అవసరాలకు అనుగుణంగా వ్యాపార లావాదేవీలను బాగా పెంపొందించుకొంటూ స్టోర్సును పటిష్టం చేశారు. ఈనాడు 'గుంటూరు సూపర్‌బజార్ ప్రగతి పథంలో సాగిపోతుందని అనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

ముఖ్య అతిథి:
శ్రీ డా. మాకినేని పెదరత్తయ్య
ఎం.ఎల్.ఏ.

ప్రారంభకులు:
శ్రీ ప్రియదర్శిదాస్, IAS
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు

శ్రీ కొర్రపాటి వెంకటనారాయణ
ఛైర్మన్, సూపర్‌బజారు

శ్రీ పొందూరి వెంకట్రావు
మేనేజింగ్ డైరెక్టర్, సూపర్‌బజార్

దికల్పవల్లి కో ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ (సూపర్‌బజార్), గుంటూరునందు
నూతనముగా నిర్మించబడిన "తారకరామా కాంప్లెక్సు"కు
నేడు ప్రారంభోత్సవం జరుగుతున్న శుభసందర్భములో ఇదే మా ఆహ్వానము.

Suresh Trading Company Phone : 729 బాబూలాల్ ప్రొప్రైటర్ బండల బజార్, గుంటూరు	శ్రీ కొర్రపాటి వెంకటనారాయణ, అధ్యక్షులు సూపర్‌బజార్, గుంటూరు	Dr. శాఖమూరి శివరామబాబు, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
Sri Swastic Trading Company ప్రొప్రైటర్: మంగీలాల్‌జి బండల బజార్, గుంటూరు	శ్రీ గుడివాడ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సూపర్‌బజార్, గుంటూరు	శ్రీ పెద్ది నరశింహారావు, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
సత్యనారాయణ ట్రేడర్స్ ప్రొప్రైటర్: మద్దు సత్యనారాయణ బండలబజార్, గుంటూరు	టాటా బైండింగ్ వర్క్స్ లాలాపేట, గుంటూరు	శ్రీ తియ్యగూర వెంకటరెడ్డి, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
కొత్తమాసు సదాశివరావు రైస్ అండ్ జనరల్ మర్చంట్స్ ఆర్. అగ్రహారం, గుంటూరు.	శ్రీనివాస రైస్ కార్పోరేషన్ గుంటూరు	శ్రీ పఠాన్ దాదుల్‌ఖాన్, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
అన్నపూర్ణ ట్రేడింగ్ కంపెనీ కనిగల్పుల సాంబశివరావు, మేనేజింగ్ పార్టనర్ కామరింద్ జనరల్ మర్చంట్స్ అండ్ కమీషన్ ఏజంట్స్ హాజరువారి స్ట్రీట్, గుంటూరు-3	నాగలక్ష్మి కుమారి బైండింగ్ వర్క్స్ లాలాపేట, గుంటూరు	శ్రీ జన్ను రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
లైన్ జి. ఉపేంద్రరావు హజారువారి స్ట్రీట్, గుంటూరు	బొగ్గవరపు సుబ్రహ్మణ్యం అండ్ కో హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ గాంధీ మార్కెట్, చీరాల	శ్రీ యం. వెంకయ్యచౌదరి, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
శ్రీనివాస కాయర్‌రోప్ మర్చంట్స్ పట్నంబజార్, గుంటూరు-3	రంగసామి అండ్ కో హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ వస్త్రలత, విజయవాడ	శ్రీ బెల్లం సుబ్బారావు, డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
కొత్తమాసు నాగేశ్వరరావు హోల్‌సేల్ అండ్ రిటైల్ డీలర్స్ యిన్ అల్యూమినియం అండ్ హిండాలియం మెయిన్‌రోడ్, గుంటూరు	Camel స్టేషనర్స్, విజయవాడ	శ్రీ కె. రామనాధం, B.A. జిల్లా సహకార శాఖాధికారి /ఎక్స్ అఫిషియో డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
కొత్తమాసు వెంకటరత్నం పార్టనర్ రత్నం గ్లాస్ అండ్ క్రాకరిహౌస్ గుంటూరు	"సిడ్స్" రిజిష్టర్డ్ S.S.I యూనిట్. నెహ్రూనగర్, గుంటూరు	శ్రీ A.V.V. ప్రసాద్. M.B.A. H.D.C. డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్/ఎక్స్ అఫిషియో డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
ధనలక్ష్మి ఎంటర్ ప్రైజస్ క్లాత్ బజార్, గుంటూరు-3	గౌతమి ఏజన్సీస్ నెం. 30090, చంద్రమౌళినగర్, గుంటూరు-7	శ్రీ పొందూరి వెంకట్రావు, B.A. మేనేజింగ్ డైరెక్టర్ సూపర్‌బజార్, గుంటూరు
దేసు గురవయ్య అండ్ కంపెనీ వాల్కాట్ దాదాస్ట్రీట్, లాలాపేట, గుంటూరు	ఉమా బైండింగ్ వర్క్స్ లాలాపేట, గుంటూరు	కల్పవల్లి సూపర్ బజార్ సిబ్బంది గుంటూరు
దిమినర్వా బైండింగ్ వర్క్స్ లాలాపేట, గుంటూరు	జూలూరి వెంకటేశ్వర్లు సుగంధ ద్రవ్యములు బండలబజార్, గుంటూరు	

ఆంధ్రపత్రిక

ఎస్.ఎస్.సి. పరీక్షాఫలితాలు

హైదరాబాద్, మే

మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలో ఈ దిగువ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు సెకండరీ బోర్డు నేడు ప్రకటించింది.

నెల్లూరుజిల్లా...

ప్రథమశ్రేణి

359940 41 42 43 44 45 46 47 48 50 51 52 53 54 55 56 58 59 60 61 63 64 65 66 68 69 91 96 98

360018 32 50 55 65 72 76 77 80 89 92 95 96 99 116 17 19 22 24 30 36 37 41 42 46 49 87 91 94 97 98 99 210 35 36 46 52 57 61 66 67 71 94 305 35 37 49 53 480 81 82 83 84 85 88 89 90 91 92 93 94 95 96 97 98 99 500 01 02 03 04 05 06 08 09 10 12 13 15 16 17 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 44 47 48 49 50 52 55 56 60 61 62 63 64 66 68 69 70 71 72 73 600 02 08 24 25 26 33 36 38 43 50 53 55 57 61 63 67 77 79 80 83 85 87 88 700 02 03 04 05 06 07 08 12 14 15 19 27 33 35 36 37 38 39 40 45 47 880 84 85 86 87 93 907 13 17 30 38 41 42 43 45 53 64 70 71 72 75

361015 24 28 53 66 71 72 74 83 85 88 89 93 97 98 100 02 08 11 12 13 243 47 50 58 59 63 72 73 75 86 87 98 99 302 03 04 05 20 35 36 40 50 57 59 60 64 74 75 76 82 415 21 32 70 76 78 88 93 503 14 16 17 20 50 54 57 58 66 68 69 72 73 602 730 36 49 65 70 800 01 03 04 05 06 07 10 11 12 14 16 17 18 20 21 23 24 25 27 28 30 31 32 34 35 36 37 38 39 40 41 42 44 45 47 48 51 53 54 55 57 58 59 61 62 63 64 65 66 68 70 71 76 78 81 82 84 86 88 89 90 91 92 93 94 95 96 99 900 01 02 03 04 05 06 07 08 09 10 12 14 15 16 18 19 20 21 22 23 24 27 28 29 60 61 62 64 67 69 70 71 75 77 80 81 82 98

362001 07 12 160 61 63 69 70 72 80 84 89 91 206 07 08 12 20 28 32 34 39 52 62 73 90 301 02 04 08 18 19 21 25 31 37 42 44 45 46 47 48 50 53 54 58 60 62 63 64 65 66 400 01 02 04 07 08 19 20 21 23 27 28 29 30 36 37 38 39 40 41 42 44 46 47 48 52 53 54 57 65 71 73 74 76 78 82 83 84 89 91 97 98 303 09 33 35 38 41 44 45 686 759 90 91 805 09 10 11 13 14 16 19 20 21 24 30 31 34 37 40 41 42 44 47 48 49 51 52 53 55 56 57 58 60 61 63 64 67 69 70 71 78 79 80 82 83 84 86 91 92 95 97 98 99 905 06 09 16 25 28 30

363062 68 71 76 78 80 86 103 15 17 21 37 39 41 43 44 56 62 73 78 97 209 16 19 31 55 63 90 94 98 312 14 15 21 25 32 37 48 77 421 36 60 61 62 64 66 67 68 70 72 73 74 76 78 79 611 31 32 44 45 46 47 48 49 51 53 54 56 59 61 62 67 74 75 76 86 87 725 26 27 31 35 37 43 44 52 57 62 63 64 70 76 85 88 91 98 801 18 20 22 23 28 37 42 45 46 47 48 49 50 51 53 54 55 56 57 58 61 65 68 76 77 80 90 91 93 94 918 23 26 29 32 33 36 42 43 44 45 48 50 55 61 64 69 72 75 76 77 86 87 88 89 90

364122 23 25 26 28 30 31 32 34 37 38 39 41 42 47 48 53 56 58 62 63 65 66 69 70 73 74 76 77 79 81 83 94 95 96 206 09 10 21 22 26 31 39 45 49 50 59 69 81 82 87 97 303 15 16 35 50 54 60 66 67 74 75 83 89 90 99 405 07 554 57 66 73 75 80 82 86 90 91 606 13 15 18 21 23 25 26 27 32 34 36 37 39 40 41 42 46 47 50 53 57 65 84 85 91 711 38 71 75 76 80 86 88 90 92 97 944 45 48 88

